నేటి దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
సోమవారం 16 అక్టోబర్ 2023 : పేజీలు 10

అట్టహాసంగా మొదలైన దసరా ఉత్సవాలు

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్: దసరా ఉత్సవాల నిర్వహణలో దేశవ్యాప్తంగా పేరెన్నిక గన్న రెండవ మైసూరు ప్రొద్దుటూరు పట్టణంలో ఆదివారం తొలి రోజు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. దసరా ఉత్సవాలు నిర్వహించే అమ్మవారి శాల, అగస్త్యేశ్వరాలయం, చెన్నకేశవస్వామి ఆలయం, రతనాల వెంకటేశ్వర స్వామి ఆలయం, రాజరాజేశ్వరీ దేవాలయం దసరా ఉత్సవ కమిటీ సభ్యులు అంకురార్పణ నిర్వహించారు. గంగా జలం కోసం శివాలయం వారు రాజీవ్ సర్కిల్ లోని పాత శివాలయం, చెన్నకేశవస్వామి ఆలయం వారు పాత బస్టాండ్ ఆంజనేయస్వామి దేవాలయం, అమ్మవారి శాల నిర్వాహకులు, రతనాల వెంకటేశ్వర స్వామి ఆలయం వారు, రాజరాజేశ్వరీ దేవాలయం వారు శివాలయం నుండి గంగాజలం తీసికొని పురవీధుల గుండా మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, డప్పు వాయిద్యాలతోపాటు ప్రత్యేకంగా అమ్మవారిశాలవారు డోలు కుళ్ల నృత్యంతో గ్రామోత్సవం నిర్వహించారు.

జిల్లాలో టికెట్ల మార్పు తప్పదా..?

-జిల్లాలో రెండు సీట్ల మార్పు తప్పని సరి అంటున్న నిపుణులు.

-అన్నమయ్య జిల్లాలో ఇరు పార్టీల టికెట్లపై హెూరాహెూరీగా చర్చలు...

-ఇంకా ఎవరికనేది నిర్ణయించకపోవడంపై పలువురు నేతల్లో గుబులు....

-అసంతృప్తిగా ఉన్న ముస్లిం మైనారిటీ నాయకులు...

-వైసీపీకి కంచుకోటగా ఉన్న రాయచోటి ముక్కలు కానుందా..

అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్: 2024 కు సంబంధించి ఎన్నికలుకు రాష్ట్రంలో పరిశీలిస్తే ఎన్నికల హడావిడి అప్పుడే మొదలైనట్లు తెలుస్తోంది. అధికారంలో ఉన్న వైఎస్ఆర్సిపి ప్రతిపక్షం ఐన టిడిపి పార్టీలు ఎవరి ప్రయత్నాల్లో వారు ఎన్నికలను ఎదుర్కోవడానికి సిద్ధమవుతున్నారు. కానీ నియోజకవర్గాల్లో ఇరు పార్టీల నాయకులు. సీట్లు తమవే అంటూ ఎవరి దారిలో వారు అధిష్టానం వద్దకెళ్లి తమకు తెలిసిన, చాలా కాలం నుంచి పరిచయం ఉన్న పార్టీలో పనిచేసే ముఖ్యమైన నాయకులను కలిసి సంప్రదింపులు జరపడం జరుగుతున్నట్లు సమాచారం. ఐతే సీట్లను ఆశించేవారు అధినేతల నుంచి స్పష్టత లేక ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో కొట్టు మిట్టాడుతున్నారు. ఒకవిధంగా చెప్పాలంటే ఇరు పార్టీల్లో నాయకులకు టికెట్లపిచ్చి పట్టుకుంది. నియోజకవర్గంలో తనకే టికెట్ అని దూసుకుపోయి ప్రచారం చేయడానికి కొందరు నేతలు సంకోచిస్తున్నారు. ప్రధానంగా తెలుగుదేశం పార్టీలో అన్నమయ్య జిల్లాలో రాయచోటి రాజెంపేట రైల్వే కోడూరు లలో టికెట్ల కోసం చాలామంది పరుగులు తీస్తున్నట్లు సమాచారం . అయితే ఈ ఈసారి ఎన్నికలలో వైఎస్ఆర్సిపి పార్టీకి కూడా ఇదే మూడు నియోజకవర్గాల్లో ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్యేల స్థానంలో కొత్త వ్యక్తులను నియమించేందుకు కూడా అధిష్టానం ఇప్పటికే జాబితా కూడా సిద్ధం చేసినట్లు పలువురు గుసగుసలాడుతున్నారు. వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాలు కేవలం పేదవారికి మాత్రమే దక్కాయని అటు మధ్య తరగతి ప్రజలకు ఇటు బడుగు వర్గాలకు ఎలాంటి ప్రయోజనం లేదని కేవలం బటన్ నొక్కుడుతో ఓట్లు రావని నియోజవర్గంలో మారుమూల ప్రాంతాలలో ప్రభుత్వం చేసిన పనులను ఎన్నికల సమయంలో చూపించి తమకు ఓట్లు వేయమని అడిగితే అప్పటికీ ఓట్లు వేసేది కష్టమని కొందరు విశ్లేషకులు మాట్లాడు కొంటున్నారు. అలా కాకుండా తాము బటన్ నొక్కాము బటన్ నొక్కినప్పుడు ఆ లబ్ధిదారులు ఓటే తమకు శిరోధార్యం అంటూ వాటి తోనే తమకు 175 కు 175 సీట్లు వస్తాయని చెప్పుకోవడం ఆయా నియోజకవర్గాల్లోని సిట్టింగ్ ఎమ్మెల్యేలు అనుకుంటున్నారు. కానీ ఈసారి 2024 ఎన్నికల్లో అలా ఉండదని యువ ఓటర్లతో పాటు మద్యం ప్రియులు ఎన్జీవోలు పలుచోట్ల గుసగుసలాడుకుంటుండగా అందిన సమాచారం. దీంతో చాలామంది నిస్సహాయులుగా ఉన్నట్లు కొంతమంది ప్రముఖులు అక్కడక్కడ చర్చించుకుంటున్నారు. కానీ టికెట్ల విషయానికి వస్తే ఎక్కడా టిడిపి నేతలు

మిగతా 2లో

దసరా ఉత్సవాలకు పటిష్ట పోలీసు భద్రత

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్: పది రోజుల పాటు పట్టణం లో ట్రాఫిక్ మళ్లింపుతో పాటు పటిష్ట భద్రతా చర్యలు ఏర్పాటు చేశామని ప్రొద్దుటూరు అడిషనల్ ఎస్పీ ప్రేర్ణాకుమార్ పేర్కొన్నారు. ఆదివారం పోలీసు సిబ్బందితో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ దశరా ఉత్సవాల సందర్భముగా కడప జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు లో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు అడిషనల్ ఎస్పీ ప్రేర్ణాకుమార్ తెలిపారు. స్థానిక అనిబిసెంట్ మునిసిపల్ స్కూల్ మైదానం లో ఆదివారం సాయంత్రం పోలీస్ సిబ్బంది అధికారులతో అడిషనల్ ఎస్పీ సమావేశం నిర్వహించారు. ఆదివారం నుంచి అక్టోబర్ 23 వరకు నవ రాత్రి ఉత్సవాలు జరుగుతున్న దృష్ట్యా భక్తులకు ఇబ్బంది కలగకుండా పోలీస్ శాఖ తరపున అన్ని చర్యలు తీసుకొన్నాము అన్నారు. ప్రొద్దుటూరు లోని ప్రతి కూడలి లో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆలయాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీస్ కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి, భక్తులు క్యూ పాటించేలా, కమిటీ సభ్యుల తో కలసి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాము అన్నారు. నవ రాత్రి ఉత్సవాలకు పటిష్ట పోలీసు భద్రత ప్రొద్దుటూరు లో నవరాత్రి ఉత్సవాల బందోబస్తు కోసం 5 మంది సి.ఐ లు,15 మంది ఎస్.ఐ లు, 63 మంది ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, 233 మంది కానిస్టేబుళ్లు, 25 మంది మహిళా కానిస్టేబుళ్లు, 92 మంది హెూంగార్డులు, 6 సెక్షన్ల సాయుధ బలగాలు, 100 మంది ఎన్ సీసీ క్యాడేట్లు సేవలను బందోబస్తులో వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని వివరించారు. పోలీస్ అధికారులు సిబ్బందితో పాటు, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి అని సూచించారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ సమావేశం లో సి.ఐ లు రాజా రెడ్డి, ఇబ్రహీం, నారాయణ యాదవ్, యుగంధర్, రమణా రెడ్డి, ఎస్.ఐ లు అమర్నాథ్ రెడ్డి, మంజునాథ్, రెడ్డి సురేష్, భాస్కర్, రుషి కేశ్వర్ రెడ్డి, పుల్లన్న, చిరంజీవి, శివ ప్రసాద్, రాజ గోపాల్ లు పాల్గొనారు.

వైకాపా విధానాలతో ప్రమాదకరంలో రాష్ట్ర భవిష్యత్తు

- కేంద్రం రాష్ట్రపతి పాలనను విధించాలి

- మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా డిమాండ్

మదనపల్లె,మేజర్ న్యూస్ : అధికార వైకాపా విధానాలతో ఏపీ భవిష్యత్తు ప్రమాదకరంలో పడిందని మాజీ ఎమ్మెల్యే,తెలుగుదేశం పార్టీ నాయకులు షాజహాన్ బాషా పేర్కొన్నారు.ఆదివారం బెంగళూరు బస్టాండులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చినతర్వాత రాష్ట్రంపరిస్థితి దయనీయంగా మారిందన్నారు. ఆర్థికసంక్షోభం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.కేవలం

మిగతా 2లో

జగనన్న ఆరోగ్య సురక్ష వైఎస్ఆర్ బీమా 0 వడ్డీని చేసుకోవాలి

-మెప్మా అధికారి గంగులయ్య

జమ్మలమడుగు మేజర్ న్యూస్:పోదామా జగనన్న ఆరోగ్య సురక్ష వైఎస్ఆర్ బీమా 0 వడ్డీ అనే బతకాలను లబ్ధిదారులు సద్విని చేసుకోవాలని మెప్మా అధికారి గంగులయ్య అన్నారు ఆదివారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ/ మెప్మా మిషన్ డైరెక్టర్ విజయలక్ష్మి కార్యక్రమాల్లో మెప్మా వైయస్ ఆర్ జిల్లా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక జమ్మలమడుగు పురపాలక సంఘం భాగ్య నగర్ ఆవరణ యందు ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవాన్ని పరిష్కరించుకొని మెప్మా ఆధ్వర్యంలో మెప్మా అధికారి గంగులయ్య మాట్లాడుత జగనన్న ఆరోగ్య సురక్ష, వైస్సార్ బీమా సున్నావడ్డీ అనేక పథకాలను లబ్ధిపొంది ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా ఉండాలని జనన్న ఆకాంక్ష అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగ్యనగర్ ఎస్ఎల్ఎఫ్ రిసోర్స్ పర్సన్ మరియు సభ్యులకు ప్రపంచచేతుల పరిశుభ్ర దినోత్సవంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగినది. సదరుకార్యక్రమం నందు చేతులు పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. మరియు ఈ చేతుల పరిశుభ్రత యొక్క ఆరు దశల గురించి వివరించడం జరిగింది. మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది సదరు కార్యక్రమంలో మెప్మా రాసులమ్మ ఉషారాణి ఎస్ఎల్ఎఫ్ రిసోర్స్ పర్సన్స్ రేణుక దేవీ మరియు సుబ్బ నరసమ్మ స్వయం సహాయ సభ్యులు పాల్గొన్నారు.

డప్పు చర్మకార వృత్తి కళాకారుల హక్కుల కోసం కృషి

కలసపాడు మేజర్ న్యూస్: సామజిక,విద్యా,వైద్య,ఆర్థిక ఆధ్యాత్మిక రంగాలలో దళితులు అభివృద్ధి సాధించాలని బాస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు ఒద్దేపోగు యోహాను తెలిపారు ఆదివారం మండల కేంద్రమైన కలసపాడు లోని బాస్ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయం నందు బాస్ సొసైటీ ఆధ్వర్యంలో డప్పు చర్మకార వృత్తి దారుల హక్కుల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాస్ సొసైటీ అధ్యక్షులు, ఒద్దేపోగు యోహానుమాట్లాడు తూ 2017-2018 నుండి 2023 వరకు జిల్లా లోని పలు ప్రాంతాలలో డప్పు, చర్మకార వృత్తి దారులకు పెన్షన్, మరియు ప్రభుత్వం ద్వారా లోన్ సహాయం పలు రకాల అభివృద్ధి సహాయాలు పొందుతున్న విషయం అందరికి తెలిసినదే, ఇటీవల పెన్షన్ కొరకు దరఖాస్తు చేసుకునేందుకు కొంతమంది, మా సొసైటీ కి సంబంధించిన ఐడి కార్డులు కంప్యూటర్ ద్వారా స్కాన్ చేసి పెన్షన్ కోసం అక్రమాలకు పాల్పడు తున్నారని తెలిసింది. ఈ కార్యక్రమం లో బద్వేలు డివిజన్ కో ఆర్డినేటర్ కిన్నెర శేఖర్ బాబు, మండల కో ఆర్డినేటర్ లు విజయకుమార్, ఓబులేసు,తదితరులు పాల్గొన్నారు.

సిద్దవటం మండలంలో గ్లోబల్ హ్యాండ్ వాష్ డే

సిద్దవటం మేజర్ న్యూస్: సిద్దవటం మండలంలో ఆదివారం గ్లోబల్ హ్యాండ్ వాష్ డే కార్యక్రమం నిర్వహించినట్లు ఈఓపిఆర్డీ పులిరామ్ సింగ్, ఏపిఎం వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని మాధవరం-1, బంగారుపేట అంగన వాడి సెంటర్ల నందు ఈఓపిఆర్డి పులి రాంసింగ్ ఆధ్వర్యంలో ప్రపంచ గ్లోబల్ హ్యాండ్ వాష్ డే సందర్భంగా చిన్నపిల్లలతో కలిసి చేతులు సబ్బుతో కడుక్కోవాలని చేతుల్లో ఉన్న క్రిమికీటకాలు బయటికి వెళ్ళిపోతాయన్నారు. అలాగే ఏపిఎం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలు స్థానిక ప్రజలకు లింగంపల్లి టక్కోలు గ్రామాల్లో చేతులు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.

బాబుతో నేను కార్యక్రమంలో కరపత్రాలు పంపిణీ

కలసపాడు మేజర్ న్యూస్: మండలంలోని తెల్లపాడు గ్రామపంచాయతీ లోని దూలం వారి పల్లి బూతు 27 కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం బాబుతో నేను కార్యక్రమంలో కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలుగు దేశం పార్టీ మాజీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి వద్దేపోగు సత్యం పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రతినిధులు ప్రజలందరూ బాబుతో నేను కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ సందర్భంగా కలసపాడు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తిమోతీ మాట్లాడుతూ మండలంలోని అన్ని బూత్ కమిటీ ల లో టిడిపి మండల ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో బాబుతో నేను కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని ప్రజలందరూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి తమ ఓటు వేసి చంద్రబాబుకు సంఘీభావం తెలియజేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు కొండే పోగు మేరమ్మ, కె క్రిస్టఫర్, ఓ యేసు రత్నం, కార్యకర్తలు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రమాదకరంలో రాష్ట్ర భవిష్యత్తు

(మొదటి పేజీ తరువాయి)కక్షపూరిత రాజకీయాలకు ఏపీ కేంద్రంగా మారిందని,అప్పుచేసి పప్పుకూడు చందంగా ముఖ్యమంత్రి జగన్ పాలన సాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ప్రజలు, పిల్లల భవిష్యత్తు కోసం,అన్ని వ్యవస్థలు బాగుపడాలంటే ఏపీలో రాష్ట్రపతి పాలన విధించాలన్నారు. కార్యక్రమంలో యువ నాయకులు జునైద్ అక్బరీ, నాగూర్ వలి,నవీన్ చౌదరి,షంషీర్,ఇంతియాజ్,నాదెళ్ల శివన్న, చీకలబైలు సర్పంచ్ ప్రభాకర్,పూలకుంట్ల హరిబాబు, బాల మాలి శేఖర్,హసీనా, నాగమణ,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా లో టికెట్ ల మార్పు తప్పదా..?

(మొదటి పేజీ తరువాయి)తనకు సీటు వస్తుందని కచ్చితంగా చెప్పలేకపోతున్నారు. వైసీపీ నేతలు కూడా వచ్చే ఎన్నికల్లో తమకు ఓట్లు వేయాలంటూ సిట్టింగ్ ఎమ్మెల్యేలు జోరుగా ప్రచారం చేస్తున్నారు, కానీ 2024 ఎన్నికల్లో వైసీపీ సీట్లు కూడా మారే అవకాశాలు ఉన్నాయని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. 2024 ఎన్నికల్లో అన్నమయ్య జిల్లాలోని ఆరు నియోజకవర్గా లైన రాయచోటి, రాజంపేట, రైల్వే కోడూరు, పీలేరు, మదనపల్లి, తంబళ్లపల్లి,ఇందులో రెండు చోట్ల సీట్ల తారుమారు తప్పదని ఆయా పార్టీల విశ్లేషకులు చెబుతున్నారు. జిల్లాలో ఆరు నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఉన్నారు, వారంతా వైసీపీలో తమకే సీట్లు వస్తాయని జనంలోకి వెళ్లి ప్రచారం చేసుకుంటు న్నారు. నాలుగున్నర సంవత్సరాల కాలంలో సీఎం జగన్ చేసిన సంక్షేమ పాలనను ప్రజలకు వివరిస్తూ.. కుటుంబ ప్రయోజనాలను గుర్తుచేస్తూ. మళ్ళీతమకే ఓట్లువేయాలని అభ్యర్థిస్తున్నారు. వాస్తవాలను పరిశీలిస్తే సీఎం జగన్ జాబితాలో అన్నమయ్య జిల్లా నుంచి కనీసం రెండు స్థానాల్లో అభ్యర్ధులు మారే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయపడు తున్నారు. ఆ స్థానాలలో పట్టున్న నాయకులను బరిలో దించాలని ఇప్పటికే వైఎస్ఆర్సిపి అధిష్టానం తగు చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. ప్రధానంగా అన్నమయ్య జిల్లా వైసీపీ విషయంలో జగన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. అందుకోసం ఇప్పటికే అన్నమయ్య జిల్లాలో విజయ వీరులను గుర్తించడానికి కొందరు మంత్రులకు బాధ్యతలు ఇచ్చినట్టు సమాచారం. దీని ప్రకారం చూస్తే అన్నమయ్య జిల్లాలో రెండు ప్రధాన కేంద్రాల్లో వైసిపి సిట్టింగుల సీట్లు తారు మారయ్యే అవకాశాలు కచ్చితంగా కనిపిస్తున్నాయి. ఆ స్థానాల్లో ఒకచోట అధికార పార్టీలో రాష్ట్రం రాష్ట్రంలో చక్రం తిప్పుతున్న ఒక ముఖ్య నేత పోటీ చేయ డానికి రంగం సిద్ధం చేసు కొంటుండగ సమాచారం. రాయ లసీమలో అధికార పార్టీలో ప్రాధాన్యత కలిగిన కుటుంబానికి చెందిన ఆ నాయకుడు ఇప్పటికే జాతీయ స్థాయిలో కూడ గుర్తింపు సంపాదించి ఉన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో మళ్లీ వైసీపీ కొలువు తీరుతుందని, అందులో ఆ నేతకు కీలక బాధ్యతలు లభించే అవకాశం ఉన్నందున రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా బరి లో దిగే అవకాశాలు ఉన్నాయి. అన్నమయ్య జిల్లా నుంచి సీట్లు తారుమారు రానున్న రెండు స్థానాల్లో ఒక ప్రధాన కేంద్రం నుంచి అనేత పోటీచేసే విధంగా ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. మరొకస్థానంలో వైసీపీ సిట్టింగ్ సీటు కూడా గల్లంతై కొత్త ముఖం తెరమీదకి రానున్నట్టు విమర్శలు ఉన్నాయి. ఆస్థానంలో కూడా రాయలసీమలో అధికార పార్టీకి చెందిన ఒక కీలక కుటుంబం అభ్యర్థిని ఖరారు చేసే అవకాశాలు ఉన్నట్టు విశ్లేషకులు చెబుతున్నారు. మొత్తం గా చూస్తే 2024 ఎన్నికల్లో అన్నమయ్య జిల్లా లోని ఆరు అసెంబ్లీ స్థానాల్లో రెండు లేదా మూడు చోట్ల వైసీపీ సిట్టింగులకు సీట్లు గల్లంతయి కొత్తవారు రంగంలోకి దిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ కూడా అన్నమయ్య జిల్లాలో మరి ఎక్కడా తమ పార్టీ అభ్యర్థులు ఎవరో ఇంకా అధిష్టానం సంకేతాలు పంపలేదు. దీంతో జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో టిడిపి నేతలు ఆందోళన చెందుతున్నారు. అన్నమయ్య జిల్లాలో టిడిపి కి సీనియర్ నాయకులు ఎంతో మంది ఉన్నారు. అయినా సరే పార్లమెంటు స్థానానికి పోటీ చేయడానికి తహతహలాడిన ఒక కొత్త నాయకుడు మనసు మార్చుకుని తాను ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తే బాగుంటుందని ప్రచారం చేసుకుంటున్నట్టు విమర్శలు రానే వస్తున్నాయి. ఈ విషయంలో టిడిపి కి చెందిన ఒక జిల్లా నాయకుడు కొంతమంది నాయకుల కు ఆశలు కల్పించి ఉన్నట్లు తెలుస్తోంది. మొన్నటిదాకా ఎంపీ సీటు కావా లని ఆశించిన ఓ నాయకుడు అకస్మాత్తుగా ఎమ్మెల్యే సీటు " బరిలో ఉన్నట్టు తెలుస్తోంది. ఇక నియోజకవర్గాల వారి టీడీపీ పరిస్థితిని పరిశీలిస్తే తంబళ్లపల్లి నియోజకవర్గం లో 2019 ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ పోటీ చేసి ఓడిపోయారు. ఈసారి ఆ స్థానంలో గెలుపు గుర్రాన్ని దించడానికి టిడిపి అన్ని రకాల సర్వేలు చేస్తున్నట్టు తెలుస్తోంది. టిడిపిలో వర్గ పోరు మితిమీరి తారాస్థాయికి చేరడంతో రాబోయే ఎన్నికల్లో సామాజిక వర్గ పరంగా బలంగా ఉన్న బీసీలకు ఆ సీటు కేటాయిస్తే. విజయం సాధిస్తుందని ఇప్పటికే పలు సర్వేలు తేల్చినట్టు సమాచారం. అందుకే అక్కడ టిడిపిలో ఎవరికి సీటు వస్తుందో ఎవరు చెప్పలేకపోతున్నారు. విషయానికి వస్తే ఆ నియోజకవర్గంలో వర్గ పోరు లేకుండా నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఏక నాయకత్వంగా నియోజకవర్గం నడుపుతున్నట్టు పార్టీ రైల్వేకోడూరు వర్గాల సమాచారం. 2019 ఎన్నికల్లో ఆయన ఓడిపో యిన ఆ గుణపాఠంతో చాలామంది నాయకులను దగ్గర కు తీసుకొని రాబోయే ఎన్నికల్లో విజయం సాధించడానికి తగిన బలాన్ని సమీకరించుకుంటున్నారనే అభిప్రాయాలు ఉన్నాయి. ఇక రాయచోటి నియోజకవర్గం లో టిడిపి సీటు ఎవరికో స్పష్టం చేయకుండా అధిష్టానం నానుస్తోంది. ఆ నియోజకవర్గానికి సీట్లును ఆశిస్తున్న వారిలో నేతలు ఉన్నారు. నియోజకవర్గ ఇన్చార్జి రమేష్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, సుగవాసి ప్రసాద్ బాబు రాయచోటి టిడిపి టికెట్ రేసులో ఉన్నారు ఆ ముగ్గురిలో రాబోయే ఎన్నికల్లో అభ్యర్థి ఎవరో త్వరగా స్పష్టం చేస్తే అధికార పక్షాన్ని దీటుగా ఎదుర్కోవడానికి అవకాశం ఉంటుందని, అలస్యం చేసే కొద్ది అక్కడ టిడిపికి విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రాజంపేట నియో జకవర్గం టీడీపీలో వర్గ పోరు బలంగా కనిపిస్తోంది. విద్యాసంస్థల అధినేతగా రాజంపేట రైల్వేకోడూరు జకవర్గం బలమైన పరిచయాలు కలిగిన జగన్మోహన్ రాజు కు టిడిపి సీటు రాబోయే ఎన్నికల్లో దక్కే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. సామాజిక వర్గ పరంగా చూస్తే రాజంపేట నియోజక వర్గంలో ఇప్పటివరకు ఎక్కువసార్లు రెండు కులాల వారికే టిడిపి సీట్లు దక్కాయి. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో కీలకంగా ఉన్న క్షత్రియ వర్గానికి సీటు కేటాయించాలని కూడా టిడిపి అధిష్టానం వద్ద సాగుతోంది. ఈ విధంగా చూస్తే రాజంపేట నియోజకవర్గ టిడిపిలో హుషారుగా ఉన్న జగన్మోహన్ రాజుకు సీటు దక్కే అవకాశాలు ఉన్నాయని పలువురు అంటున్నారు. నియోజకవర్గంలో తగినంత పట్టు సాధించిన తనకు సీటు రాకుండా ఎలా పోతుందని ఇన్చార్జి బత్యాల చెంగల్ రాయలు నమ్మకంతో ఉన్నారు. తనకు కూడా సీటు కావాలని మేడా విజయ శేఖర్ రెడ్డి తన ప్రయత్నాలను తాను చేసుకుంటున్నారు. ఇక అవకాశం ఇస్తే తాను కూడా పోటీ చేస్తానని ఇటీవలనే వైసీపీ నుంచి టిడిపి తీర్థం పుచ్చుకున్న పోలి సుబ్బారెడ్డిక రీడా సిద్ధపడుతున్నారు. ఒకవేళ తనకు కాకుండా రాజంపేట సీటు ఎవరికి ఖరారు చేసినా తాను మాత్రం అభ్యర్థి విజయం కోసం పని చేస్తానని చెబుతున్నారు. విషయంలో కదుపుతోంది. అక్కడ 2019 ఎన్నికల్లో పోటీ చేసి ఇదిలా ఉండగా రాజంపేటపై మోజు పడిన ఒక ఓడిపోయిన దొమ్మలపాటి రమేష్ తిరిగి 2024 ఎన్నికల్లో నాయకుడు తనకు టిడిపి ఎమ్మెల్యే సీటును ఇవ్వాలని కూడా పోటీ చేయడానికి అన్ని విధాల సమాయత అధిష్టానం వద్ద పంచాయతీ పెట్టినట్టు సమాచారం. ఈవిషయంలో జిల్లాకు చెందిన పార్టీ కీలక నేత అండదండలు పుష్కలంగా ఉన్నట్టు విమర్శలు ఉన్నాయి. నియోజకవర్గంలో 2024 ఎన్నికల్లో అభ్యర్థి ఎవరో ఇప్పటికీ ఎవరికీ అర్థం కావడం లేదు. 2019. ఎన్నికల్లో ఓటమిపాలైన పంతగాని నరసింహ ప్రసాద్ ఆ తర్వాత టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగపు అధ్యక్షులుగా పార్టీ బాధ్యతలను స్వీకరించారు. అయినా సరే ఆయన దృష్టంతా రైల్వే కోడూరునియోజకవర్గం పైనే ఉండడంతో నియోజకవర్గంలో పర్యటనలు చేస్తున్నారు. రైల్వే ముగ్గురు కోడూరు టిడిపిలో బాధ్యతలు నిర్వహించే కస్తూరి విశ్వనాథం నాయుడు 2024 ఎన్నికల్లో గెలుపు గుర్రం కోసం అన్వేషిస్తున్నట్టు సమాచారం. ఇప్పటికే రెండు. మూడు పేర్లు వినిపిస్తున్న వారిలో ఎవరిని రంగంలోకి దించబోతున్నారో ఎవరికి అర్థం కావడం లేదు. ఈ విధంగా అన్నమయ్య జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో ఎవరి సీట్లు తారుమారవుతాయో.. ఎవరెవరు బరిలో ఉంటారో.. అర్థం కాని పరిస్థితులు నెలకొన్నాయి.. పెరుగుతున్న ఆశావహులు అన్నమయ్య జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో సీట్లను అశించే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. అటు వైసీపీ ఇటు టిడిపిలో ఆ పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది. కొన్ని నియోజకవర్గాల్లో ఇంచార్జీలతో నిమిత్తం లేకుండా ఇప్పటికీ కొందరు ఆయా పార్టీల అధిష్టానాలతో టచ్ లో ఉన్నారు. తమకు సీటు కచ్చితంగా వస్తుందని ప్రచారం చేసుకుంటున్నారు. ఈ విషయంలో వైసీపీలో కొందరు ఈ కొత్త నేతలు ఆ పార్టీ సీట్ల కోసం శాయశక్తులా ప్రయత్నాలు చేస్తున్నారు. టిడిపిలో కూడా రాబోయే ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆశావహుల సంఖ్య బాగా పెరుగుతోంది. ఈ విషయంలో రాజంపేట, రాయచోటి నియోజణవర్గాలు ముందున్నాయి. తంబళ్లపల్లి పీలేరు మదనపల్లి నియోజకవర్గం లో కూడా పట్టుగలిగిన సామాజిక వర్గం నుంచి అభ్యర్థిని బరిలోదించడానికి అధిష్టానం ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే ఆనియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తున్న బీసీ సామాజిక వర్గానికి చెందిన నేతలు కూడా సీటు ఆశిస్తున్నారు. మదనపల్లి నియోజకవర్గంలో టిడిపి సీటు కోసం ముగ్గురు బరిలో ఉన్నారు. అయినా సరే. టిడిపి అధిష్టానం అన్నమయ్య జిల్లాలో అభ్యర్థుల క్లారిటీ ఇవ్వకపోవడంతో ఆశావహుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఏది ఏమైనా 2024 ఎన్నికలు మామూలుగా ఉండవని ఒకరినొకరు నాయకులు నువ్వా..నేనా అనే సైలిలో పోటా పోటీ గా అధి కార ప్రతిపక్ష నాయకులు ఎవరంతకు వారు రంగం సిద్దం చేసుకుంటున్నట్టు తెలుస్తోంది. అంతే కాకుండా ఈసారి పార్టీల సీట్లు మారినా చెప్పనవసరం లేదని పలువురు చెప్పుకొంటున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

రామాపురం, మేజర్ న్యూస్:కర్నూలు చిత్తూరు జాతీయ రహదారి మండల పరిధిలోని రిలయన్స్ పెట్రోల్ బంక్ వద్ద ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో షేక్ రేహన్ 18 అక్కడికక్కడే మృతిచెందాడు షేక్ తోహత్ తీవ్ర గాయాలపాలైనట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు రాయచోటి చెందిన వీరు టీ తాగడానికి ఐరిష్ గ్రాండ్ హెూటల్ వద్దకు ఏపీ 39 39 కేకే 97 80 నెంబర్ గల టూ వీలర్ లో బయలుదేరాను కడప వైపు నుండి వస్తున్న టిఎన్ 59 బి ఈ 98 86 నెంబర్ గల కంటైనర్ ను రిలయన్స్ పెట్రోల్ బంక్ వద్దకు రాగానే ఢీకొట్టడంతో రోషన్ అక్కడక్కడ మృతి చందదా తోహత్ కు తీవ్ర గాయాలు అయ్యాయి రోషన్ అన్వర్ గ్రాఫిక్ లో పని చేసేవాడు పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని రాయచోటి ప్రభుత్వాసులకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

లారీని ఢీకొని ఒకరు మృతి

రైల్వే కోడూరు మేజర్ న్యూస్ : నియోజకవర్గంలో ఓబులవారిపల్లె మండలం మంగంపేట అగ్రహారం వద్ద ఆగి ఉన్న లారీని డీకొనడంతో యువకుడు మృతి చెందాడు. రైల్వే కోడూరు మండలం శెట్టిగుంట గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం (27) మోటార్ బైక్‌లో వెళుతూ శనివారం ప్రమాదవశాత్తు ఆగి ఉన్న లారీని అక్కడికక్కడే ఢీ కొట్టారు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఓబులవారిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి పోస్ట్ మార్టం నిమిత్తం రాజంపేట సార్వజనిక ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

వైసీపీలో 20 కుటుంబాలు చేరిక



సుండుపల్లి మేజర్ న్యూస్: సుండుపల్లి మండలం గుండ్లపల్లి గ్రామపంచాయతీ కేతిరెడ్డి గారి పల్లి కి చెందిన టిడిపి కార్యకర్తలు రాజంపేట బోయినపల్లి వైసీపీ కార్యాలయంలో శాసనసభ్యులు మేడ మల్లికార్జున్ రెడ్డి సమక్షంలో వైసిపి కండువా కప్పుకొని వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల కోసం చేస్తున్న కార్యక్రమాలు చూసి 20 కుటుంబాలు వైసీపీలోకి రావడం జరిగిందని, ఎమ్మెల్యే మేడ మల్లికార్జున్ రెడ్డి సాదరంగా మమ్ములను ఆహ్వానించాలని 20 కుటుంబాల వారు తెలియజేశారు. చెన్నూరు మునయ్య, బాలిపోగు ఆంజనేయులు, చెన్నూరు శ్రీనివాసులు, బాలి పోగు హరి, బాలిపోగు వెంకటేష్, సలవ మల్లికార్జున, జంగంపల్లి కొండయ్య తదితర కుటుంబాల వారు వైసిపిలో పార్టీలో చేరారు.

ఇంటింటికీ 'బాబుతో నేను'

-ఓటుతో బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపు

చెన్నూరు మేజర్ న్యూస్: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు వ్యతిరేకంగా చెన్నూరులోని పలు కాలనీల్లో టీడీపీ శ్రేణుల నిరసనలు తెలిపుతున్నారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టీడీపీ నాయకులు,కార్యకర్తలు వినూత్నంగా ప్రదర్శనలు చేపడుతున్నారు. టీడీపీ మండల అధ్యక్షులు కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి,మరోవైపు మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ఐ. శివారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి వైసీపీ ప్రభుత్వం చేస్తున్న కుట్ర,చంద్రబాబు అరెస్ట్ తీరును ప్రజలకు వివరిస్తున్నారు.'బాబుతో నేను' పేరిట కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ పాలనకు ప్రజలు ముగింపు పలకాలని పిలుపునిచ్చారు. మాజీ సీఎం చంద్రబాబునాయుడు ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రజలకు తెలియజేశారు. జైలులో కనీస సౌకర్యాలు కల్పించడం లేదని,బాబుకు ఏదైనా జరిగితే వైసీపీ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. బాబును వేధిస్తున్న వైసీపీ సర్కారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ ప్రభుత్వ తీరు ప్రతిఒక్కరూ ఖండించాల్సి ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ సైకో జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పాలన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు 'సైకో పోవాలి... సైకిల్ రావాలి' అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో మల్లి కార్జున రెడ్డి,మైనార్టీ నాయకులు షబ్బీర్, టీడీపీ నాయకులు చలపతి, లక్ష్మీ నారాయణ, అతికారి విశ్వం, చెన్నూరు రాంప్రసాద్, కొండలా చెన్నయ్యు, పలువురు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామంలో ఎలాంటి భూ కబ్జా జరగలేదు : సర్పంచ్ వైష్ణవి

రామాపురం, మేజర్ న్యూస్: మండలంలోని కల్పనాయుని చెరువు పంచాయతీలో ప్రభుత్వ భూములను ఎవరు కబ్జా చేయలేదని ఆ గ్రామ సర్పంచ్ కర్నాటి వైష్ణవి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలోని 328 సర్వే నెంబర్ లో భూ కబ్జా జరిగినట్లు తమపైన. మాజీ సర్పంచ్ పై నింద్యా ఆరోపణలు చేయడం నిజం కాదని అన్నారు. గ్రామంలో ఎస్సీ కుటుంబాలు 200 వందలు ఉన్నాయని. గతంలోని 30 సంవత్సరాల క్రితం 100 కుటుంబాలకు పైగా. సుద్దమల్ల. సంబేపల్లి. లక్కిరెడ్డి పల్లి. రామాపురం .మండలంలోని ఎస్సీ కుటుంబాలకు ఒక్కొక్కరికి 5 ఎకరాలు చొప్పున డి పట్టాలు ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ప్రస్తుతం 47 సర్వే నెంబర్ లో ప్రభుత్వ భూమి ఉందన్నారు. ఈ సర్వే నంబర్ లో మాపై ఆరోపణలు చేసే వారు భూమిని ఆక్రమించుకొని పక్క గ్రామాల వాళ్లకు ఎకరా రూ 2లక్షల రూపాయలతో భూమిని అమ్ముకుంటున్నారని అన్నారు. ఈ భూమిలో అసైన్మెంట్ పట్టాలు యువ్వ నప్పటికీ భూమిని ఒక్కొక్కరు 5 నుంచి 10 ఎకరములు ఆక్రమించుకొని తమ భూములంటూ పక్క గ్రామాల వారికి అమ్ముకుం టున్నారని ఆమె అన్నారు. కువైట్లో ఉన్న వారికి. చిన్న బిడ్డలకు కూడా డి పట్టాలు కావాలంటూ దరఖాస్తులు చేసుకున్నారని అన్నారు. అయితే అధికారులు వాటిని పరిశీలించగా వారు గ్రామంలో లేరని ప్రజలు తెలపడంతో అధికారులు వెళ్లిపోయారు. దీంతో వారు తమపై తప్పుడు ఆరోపణలు చేశారని ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జీలగ కృష్ణయ్య. వెంకటసుబ్బారెడ్డి. బాబు. రామ్మోహన్ రెడ్డి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర ద్విచక్రవాహన చోరీముఠా గుట్టురట్టు

-ఐదుగురి అరెస్ట్, 22 వాహనాల స్వాధీనం...

మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్:అంతర్రాష్ట్ర ద్విచక్రవాహన చోరీముఠా గుట్టును మదనపల్లె వన్ టౌన్ పోలీసులు రట్టు చేశారు. ఈ కేసులో ఐదుగురిని అరెస్టు చేసి వారి నుంచి 22 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ కేశప్ప, సీఐ మహబూబ్ బాషాలు తెలిపారు. ఆదివారం స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేసు వివరాలను మీడియాకు వెల్లడించారు. డీఎస్పీ కథనం మేరకు.. వన్ టౌన్ పోలీసులు ఇటీవల స్థానిక బెంగళూరు రోడ్డులో వాహన తనిఖీలు చేస్తుండగా ఐదుగురు వ్యక్తులు మూడు ద్విచక్రవాహనాల్లో వచ్చారు. కాగా పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా నిందితులను అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించారు. అనంతరం తమదైన శైలిలో విచారించగా వారు నేరం అంగీకరించారు. ఈ మేరకు కర్ణాటక కావడి శ్రీనివాస్, బి.కొత్తకోటకు చెందిన వరదరాజులు, మదనపల్లెకు చెందిన అజీజ్, తనకల్లుకు చెందిన మహమ్మద్ రసూల్, ములకలచెరువుకు చెందిన శేఖర్ ల పై కేసునమోదు చేశారు. ఈ కేసులో ఆదివారం ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించి వారినుంచి రూ. 4 లక్షలు విలువ చేసే 22 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు.

జేసీబీ చోరీకేసులో మరో నిందితుడి అరెస్ట్

జేసీబీ చోరీకేసులో మరో నిందితుడిని అరెస్టు చేసి అతని నుంచి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ కేశప్ప తెలిపారు. నిమ్మనపల్లె మండలం బండ్లపై పంచాయతీ జాండ్రబైలుకు చెందిన రెడ్డిశేఖర్ ఇటీవల తట్టివారిపల్లె కూడలిలో రోడ్డు పక్కన నిలిపి ఉంచిన జేసీబీ వాహనాన్ని చోరీ చేశాడు. ఈ మేరకు కేసునమోదు చేసిన పోలీసులు చివరికి డ్రైవరే నిందితుడిగా గుర్తించి అరెస్టు చేశారు. ఈ కేసులో ఆదివారం ముద్దాయిని రిమాండ్ కు తరలించి అతని నుంచి రూ. 15 లక్షలు విలువ చేసే వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ కేస్ అఫ్ సిఐ మహబూబ్బాషా తెలిపారు

అమెరికాలో అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణపై మదనపల్లెలో సంబరాలు

STATUE OF EQUALITY

మదనపల్లె,మేజర్ న్యూస్ : స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ పేరుతో భారత రాజ్యాంగ పిత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ అతిపెద్ద విగ్రహం,శనివారం అమెరికాలో ఆవిష్కృతమైంది. అగ్రరాజ్యం అమెరికాలో అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మదనపల్లెలో వీసీకే పార్టీ మరియు భారతీయ అంబేడ్కర్ సేన శ్రేణులు పెద్దఎత్తున సంబరాలు నిర్వహించారు. అమెరికాలో అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరణ జరుగుతున్నంత సేపూ,అంటే భారత కాలమానం ప్రకారం శనివారం రాత్రి 8-15 గంటల నుండి అర్ధరాత్రి 12 గంటల వరకూ ఎంతో ఉత్సాహభరితంగా ఈ సంబరాలు జరిగాయి. స్థానిక బెంగళూరు రోడ్డు నందలి అంబేడ్కర్ విగ్రహానికి ముందుగా పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా అనంతరం అమెరికాలో ఆవిష్కరించబడిన అంబేడ్కర్ విగ్రహం ఫొటో బ్యానర్ ను ప్రదర్శించి,బ్యానర్ ముందు పెద్దఎత్తున బాణాసంచా పేల్చి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. విశ్వవ్యాప్తమైన అంబేడ్కర్ ఖ్యాతిని కీర్తిస్తూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్ మాట్లాడుతూ అగ్రరాజ్యం అమెరికాలో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. అదేవిదంగా ఇది భారత పౌరులందరికీ ఎంతో గర్వకారణమని చెప్పారు. అంబేడ్కర్ యొక్క అతిపెద్ద విగ్రహం ఉత్తర అమెరికాలోని మేరీల్యాండ్ ప్రాంతం నందలి అకోకిక్ నగరంలో శనివారం ఆవిష్కరించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాస్ కేంద్ర కమిటీ సభ్యులు ప్రజాకవి పోతబోలు రెడ్డెప్ప,బురుజు లక్ష్మీనారాయణ,బహుజన ఉద్యోగ నాయకులు చిట్టిబాబు,డాక్టర్ గంగాద్రి,అంజనప్ప,గిరిబాబు, చిన్నప్ప, అడ్వకేట్ సోమశేఖర్ లతోపాటు వీసీకే మరియు బాస్ నాయకులు వి.మునివెంకటప్ప, సంపంగి,నీరుగట్టి రమణ,పీర్ బాషా, రవిశంకర్, సూర్య,క్రాంతి,తలారి కృష్ణ, జనార్ధన్,గంగాధర్,యోగి ,గంగులప్ప, భార్గవ్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బి.టి.కళాశాలను సందర్శించిన శ్రీవిద్యానికేతన్ విద్యార్థులు

మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణంలోని బెసెంట్ దివ్యజ్ఞాన ప్రభుత్వ కళాశాలకు ఆదివారం తిరుపతికి చెందిన శ్రీవిద్యానికేతన్ విద్యార్థులు విచ్చేశారు. శ్రీ విద్యానికేతన్ సైన్స్ టీచర్,కళాశాల పూర్వ విద్యార్థిని సి.శైలజ,ఫిజిక్స్ టీచర్ బి.శ్రీనివాస్ నేతృత్వంలో విద్యానికేతనుకు చెందిన 22 మంది విద్యార్థినీ,విద్యార్థులు కళాశాలను సందర్శించుకున్నారు. ఈ సందర్భంగా వాళ్లు కళాశాలలోని ఆఫీస్,బెసెంట్ హాల్ అలాగే రవీంద్రనాథ్ ఠాగూర్ జాతీయ గీతాన్ని బెంగాలీ నుండి ఆంగ్లంలోకి అనువాదం చేసిన కళాశాల కాటేజీని సందర్శించుకున్నారు. స్వతంత్ర సమరయోధురాలుఅనీబెసెంట్ మరియు విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ నడయాడిన ఒక చారిత్రాత్మక కళాశాలను చూసి విద్యార్థులు,సిబ్బంది పరవశానికి గురయ్యారు. డాక్టర్ అనిబిసెంట్ విగ్రహం వద్దా,రవీంద్రనాథ్ ఠాగూర్ విగ్రహం వద్దా ఇంకా కళాశాలలోని పలుచోట్ల వారు గ్రూప్ ఫోటోలు దిగారు. విజిటర్స్ బుక్కులో తమ సందేశాలను నమోదు చేశారు. శైలజ మాట్లాడుతూ తమ విద్యార్థులతో కళాశాలకు వచ్చి సందర్శించుకోవడానికి అనుమతి కోరుతూ ఇ-మెయిల్ పంపినప్పుడు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.ఆనంద్ రెడ్డి వెంటనే స్పందించి అనుమతిచ్చారని అందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. శ్రీవిద్యానికేతన్ విద్యార్థులు,టీచర్లు బీటీ కాలేజీకి చేరుకోగానే కళాశాలకు చెందిన వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ డి.శ్రీనివాసులు ఇతర సిబ్బంది దగ్గరుండి కళాశాలలోని దర్శనీయ స్థలాలను వారికి చూపించారు.

ప్రకటన

నా పాస్పోర్ట్ పోయింది నా పేరు ఒతురు హబీబ్ తండ్రి ఓతురు జైనుల్లా, పాస్పోర్ట్ డబ్ల్యు7688530 నంబర్ గల పాస్పోర్ట్ పోయింది. ఎవరికైనా దొరికిన, వివరాలు తెలిసిన, నా సెల్ నంబర్ 9866500823 గాని, ఇంటి నెంబర్ 4/191,చిలమకూరు గ్రామం,పోస్ట్, ఎర్రగుంట్ల మండలం, వైఎస్ఆర్ కడప జిల్లా, 516310కు సమాచారం యివ్వకొచున్నాము.

మహాద్భుతంగా దసరా మహోత్సవం

-పార్వతీదేవి అలంకరణలో ఉమాదేవి అమ్మవారు

అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం చెక్ పోస్ట్ వద్ద శివనంది సర్కిల్ నందు శ్రీ ఉమా మహేశ్వర స్వామి దేవస్థానం నందు నేటి నుండి శ్రీ ఉమాదేవి శరన్నవరాత్రి దసరా మహోత్సవములు మహా అద్భుతంగా ప్రారంభమయ్యాయి. శరన్నవ రాత్రి దసరా మహోత్సవంలో భాగంగా మొదటి రోజు ప్రధాన అర్చకులు నటరాజస్వామి ఆధ్వర్యంలో ఉదయం మంగళ వాయిద్యాలు, కలశ స్థాపన గణపతి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీ ఉమాదేవి అమ్మవారు పార్వతి అలంకరణ లో భక్తులకు దర్శనమిచ్చారు. మహిళ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి మొక్కులు చెల్లించుకున్నారు. వచ్చిన భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం నందు దసరా మహోత్సవములు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఒక్కొక్క రోజు ఒక్కొక పూజా కార్యక్రమాలతో పాటు అమ్మవారిని పలు రకాల అలంకరణలగా గావించి భక్తులకు దర్శన భాగ్యంలు కల్పిస్తున్నామన్నారు. రాయచోటి నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న భక్తాదులందరూ కూడా అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపా కటాక్షాలు పొందాలని వారు సూచించారు.

బాలా త్రిపుర సుందరి దేవిగా రెడ్డెమ్మ తల్లి



గుర్రంకొండ మేజర్, న్యూస్: అన్నమయ్య జిల్లా, గుర్రంకొండ మండలం ,చెర్లోపల్లి గ్రామంలో వెలసిన రెడ్డమ్మ దేవత దేవస్థానం నందు దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా మొదటి రోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయ అర్చకులు అమ్మవారికి పంచామృత అభిషేకం నిర్వహించి, పరిమళభరిత పుష్పాలతో అమ్మవారి ఉత్సవ మూర్తిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. తదుపరి కలశ స్థాపన, గణపతి పూజ, పుణ్యాహవచనం, చేసి సామూహిక కుంకుమార్చన నిర్వహించడమైనది. షోడశ విద్యకు అధిష్టాన దేవత అయిన అభయ హస్త ముద్రలో ఉన్న ఈ తల్లిని ఆరాధిస్తే మానసిక బాధలు తొలగి నిత్య సంతోషం కలుగుతుందని అర్చకులు బాలా త్రిపుర సుందరి దేవి యొక్క విశిష్టతను భక్తులకు వివరించారు పూజలో పాల్గొన్న భక్తులందరికీ తీర్థప్రసాదాలు వితరణ చేయడమైనది. రేపు రెండవ రోజు అమ్మవారు గాయత్రీ దేవిగా దర్శనమిస్తారని ఆలయంలో ఈఓ మంజుల తెలియజేశారు.

దీక్షా బంధనం అలంకరణలో శ్రీగంగా భవాని అమ్మవారు

సిద్దవటం మేజర్ న్యూస్: మండలంలోని మాధవరం–1 గ్రామ పంచాయతీలోని బంగారుపేట గ్రామ శివారులో వెలసిన శ్రీ గంగాభవాని అమ్మవారు దేవీ శరన్నవరాత్రులలో భాగంగా మొదటిరోజు ఆదివారం దీక్షా బంధనం అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు అమ్మవారికి అభిషేకం, అలంకరణ, సహస్త్రనామార్చన, అష్టోత్తరం, లలితా సహస్రనామార్చన, దేవీ ఖడ్గమాల, కుంకుమార్చన వంటి పూజా కార్యక్రాలను నిర్వహించారు. భక్తులు అమ్మవారి గుడి చుట్టూ ప్రదక్షణలు చేసి అమ్మవారిని దర్శించుకొని కాయా, కర్పూరాలను సమర్పించి పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

మా ఊరు సినిమా యూనిట్ కి సత్కారం

- నిర్మాత మంజునాథ్ రెడ్డి

పులివెందుల మేజర్ న్యూస్: అభిరుచి గల నిర్మాత అయినటువంటి మంజునాథ్ రెడ్డి నిర్మాణ సాధ్యంలో రూపుదిద్దుకున్నటువంటి మా ఊరు సినిమా హీరో మహేష్ కి మరియు నిర్మాత మంజునాథ్ రెడ్డికి 1992 పదవ తరగతి బ్యాచ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంజునాథ్ రెడ్డి మిత్ర బృందం మాట్లాడుతూ సహచర విద్యార్థి మిత్రుడు అయినటువంటి మంజునాథ్ రెడ్డి రాయలసీమ ప్రాంత యాస, ప్రాస సాంప్రదాయాలను మరియు యుక్త వయసులో లక్ష్యాలను ఏర్పరచుకుని ఎన్ని కష్టాలు ఎదురైనా వాటిని ఎదుర్కొని విజయం సాధించడాన్ని ప్రధానాంశంగా నిర్మాణ విలువల్లో ఎక్కడ రాజీ పడకుండా మరియు అభిమానుల అంచనాలను అందుకుంటూ హీరో మహేష్ విజయం సాధించారని ఈ సందర్భంగా వారికి మిత్రమండలి సమక్షంలో ఘన సత్కారం నిర్వహించి వారు ఇటువంటి ఎన్నో విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 1992 పదవ తరగతి మిత్రులు రామనాథ, జయ ప్రకాష్, మధు, మెహబూబ్ భాష, రమేష్, రాజా సురేష్ బాబు చంద్రబాబు రెడ్డి తదితర మిత్ర బృందం పాల్గొన్నారు.

శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

పులివెందుల రురల్ మేజర్ న్యూస్: ఆదివారం శరన్నవరాత్రారంభం మరియు వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో బాగంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. శ్రీ సూర్య, సూర్య డ్యాన్స్ అకాడమీ, మదనపల్లి వారి శిష్య బృందంచే జనపదం మరియు వెస్టన్ నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. అదివో అల్లదివో శ్రీహరి వాసము, ఓం మహాప్రాణ దీపం,గణనాయకాయ గణదైవతాయ గణాధ్యక్షాయ ధీమహి..,గంధసిరి వనమాలి జారు జారు బండ మీద, బంగినపల్లి మామిడి పండు రంగు మీదుంది, హే చుక్కల చున్నీకే,అత్త కొడుకో మేనత్త కోడుకా, బంగార బంగార బులెటెక్కి వచ్చేయ్ రా,ఒక పారు ముగ్గురు దేవదాసులు, తదితర పాటలకు నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో నృత్య శిక్షకుడు సూర్య కుమార్, పరిపాలనా అధికారి సుధాకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

చౌడేశ్వరి ఆలయంలో ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు

మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని నీరుగట్టువారి పల్లిలో వెలసిన చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి.తొలిరోజైన ఆదివారం అమ్మవారు పసుపు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా శ్రీచౌడేశ్వరి అమ్మవారిని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తొగటవీర క్షత్రియుల ఆరాధ్య దైవం చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో దసరా ఉత్సవాలకు ప్రతిష్టాత్మ కమైన ఏర్పాట్లు చేశారని కితాబునిచ్చారు.ప్రజలందరిపై అమ్మవారి అనుగ్రహం ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు ఉప్పు రామచంద్ర మాట్లాడుతూ ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది శరన్నవరాత్రి ఉత్సవాలకు బ్రహ్మాండమైన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.తొమ్మిది రోజులపాటు అమ్మవారు వివిధ అలంకరణలో దర్శనమిస్తారన్నారు.కావున భక్తులంతా చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నార్నవరం వెంకటేష్,రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి దొరస్వామి నాయుడు,మహబూబ్ ఖాన్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే భారతదేశ సమగ్రాభివృద్ధి సాధ్యం

- మదనపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎస్.రెడ్డి సాహెబ్

మదనపల్లె,మేజర్ న్యూస్ : భారతదేశ సమగ్రాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మదనపల్లి నియోజకవర్గం నాయకులు మరియు పట్టణ అధ్యక్షులు ఎస్.రెడ్డి సాహెబ్ పేర్కొన్నారు.ఆదివారం మదనపల్లి పట్టణం,ఎగువ కురవంక,నిమ్రాహ్ మసీదు సమీపంలో కురవంక యూత్ సయ్యద్ బేగ్ మరియు షేక్ సోనుల సంయుక్త ఆధ్వర్యంలో సుమారు 52 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్.రెడ్డి సాహెబ్ హాజరయ్యారు.ముందుగా స్థానిక యువత బాణాసంచా పేల్చి,పూలమాలతో ఆయనకు ఘనస్వాగతం పలికారు.అనంతరం పార్టీలో చేరిన యువతకు ఆయన కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.యువత పిట్టు,ఫయాజ్, లాలున్,అనీష్, ఇసాక్ కురువంక యువత కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ సందర్బంగా ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాత్రమే దేశంలో సర్వమత సంక్షేమానికి,అభివృద్ధి బాటలు వేస్తుందన్నారు. రానున్న ఎన్నికలలో రాహుల్ గాంధీ నాయకత్వాన్ని యువత మొత్తం బలపరిచి,కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ముందుండి నడిపించాలని కోరారు.దేశ అభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ పాత్ర అమోఘమైందన్నారు.ప్రస్తుతం బిజెపి అవలంబిస్తున్న విధానాలతో దేశ ప్రజలు విసిగిపోయారని,కాంగ్రెస్ పాలన కోసం ఆత్రుతగా వేచి చూస్తున్నారన్నారు. అదేవిధంగా సర్వ మానవ సమానత్వమే తమ పార్టీ విధానమని లౌకికవాదానికి సరైన నిర్వచనం చెప్పిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ఆయన ఉద్ఘట్టించారు. ఇందులో భాగంగా పార్టీలో చేరిన యువతకు బాస్కెట్ బాల్ కిట్ ను బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్ మీనా కుమారి,వై.సురేంద్ర రెడ్డి,డాక్టర్ ఎస్.కే.బాషా, మహమ్మద్ రఫీ,మహబూబ్ పీర్,మహమ్మద్అలీ,సయ్యద్ ఖాసిం, పాలేటి, బాబ్ జాన్,అల్లా బక్షు,కురవంక యువత పాల్గొన్నారు.

టిడిపి బీసీ నాయకులు కప్పిర శ్రీనివాసులుకు ప్రాణహాని

- రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్

కురబలకోట,మేజర్ న్యూస్ : టిడిపి నేతలపై దాడులు చేయటం,పీడీ యాక్టులు పెట్టడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగుతోందని టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.తంబళ్లపల్లి నియోజకవర్గం,కురబలకోట మండలం,అంగళ్లు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా పి.సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కప్పిర శ్రీనివాసులుకి అక్రమ కేసుల హానితోపాటు ప్రాణహాని ఉందన్నారు.వారి ఇంటి ముందు అజ్ఞాత వ్యక్తులు తిరుగుతున్నారని,ఆ వ్యక్తులు చుట్టపక్కల ఇళ్ళకి వెళ్లి గంజాయి అమ్ముతున్నారనే దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. కప్పిర శ్రీనివాసులు 40 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నారని,స్థానికంగా ప్రజల దీవెనలు నిండుగా ఉన్నాయన్నారు.పోలీసులు ఈ విషయంపై విచారణ జరపాలని,అందుకుగాను తాము సీసీ వీడియోలు అందజేస్తామన్నారు.కప్పిర శ్రీనివాసులకి హాని ఉందనే విషయాన్ని నారా లోకేష్ కి తెలియజేశామన్నారు.అధికార పార్టీ నేతలు చెప్పారని అక్రమ కేసులు పెడితే పోలీసులు ప్రతిఫలం అనుభవించక తప్పదన్నారు. కప్పిర శ్రీనివాసులుపై అక్రమకేసులు పెడితే న్యాయపోరాటం చేస్తామ న్నారు. వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి అటుంచితే,టీడీపీలో బలవంతులైన కార్యకర్తలని కేసుల్లో ఇరికిస్తున్నారని ఆరోపించారు. దాడులు చేసి,ఇబ్బందులు పెట్టి,పీడీ యాక్టులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మా కార్యకర్తలకు ఏ చిన్న ప్రమాదం జరిగినా చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఇప్పటికైనా వైకాపా ప్రభుత్వం ఇటువంటి విధానాలను విడనాడి,రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెడితే మంచిదని ఆయన హితవు పలికారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రుద్ర బాలకృష్ణ,మోహన్ రెడ్డి,అయూబ్ బాషా, వెంకట రమణారెడ్డి, దేవరింటి చంద్ర,లక్ష్మన్న, భాస్కర్,మేజారి సదాశివ, విశ్వనాథ్, ఎం.వి.నాయుడు,అంజి,అలంవల్లి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

చిట్వేలి మేజర్‌న్యూస్ : చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 30 ఆంధ్రా బెటాలియన్ ఎన్సిసి ట్రూప్ కమాండర్ పసుపుల రాజశేఖర్ ఆధ్వర్యంలో భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి ఎన్సిసి విద్యార్థులచే పూలమాలవేసి 92వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్సిసి అధికారి పసుపుల రాజశేఖర్ మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం దేశ ప్రతిష్టను ప్రపంచానికి చాటిన మేధావి ఎంత గొప్ప స్థానంలో ఉన్న సాదా సేద జీవితం గడిపిన వ్యక్తి తన జీవిత గమునాన్ని పరిశీలిస్తే ఎక్కడో పేపరు వేసుకుంటున్నాపేపర్ బాయ్ భారతదేశ అనుశాస్త్ర పితామకుడిగా కీర్తించబడ్డాడు రాష్ట్రపతి పదవి కోసం అతను ప్రయత్నం చేయలేదు ఆయన కోసం దేశ నాయకులు అన్వేషించి పదవిని ఇవ్వడం జరిగింది పదవి విరమణ చేసిన తర్వాత కూడా ఎంతో మంది విద్యార్థులకు విద్యా సంస్థలలో ఉత్తేజితం కలిగించిన మేధావి నేటి పిల్లలు, యువత చెడు అలవాటులకు బానిస అవకుండా అబ్దుల్ కలాం లాంటి గొప్పవ్యక్తులను ఆదర్శం చేసుకొని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని, వాటిని సాధించే వరకు పట్టు వదలకుండా కృషి చేసినప్పుడే మాతృ భూమి ఋణం తీర్చిన వారమవుతా మన్నారు. ఈ సందర్భంగా పాఠశాల భౌతికశాస్త్ర ఉపాధ్యాయులుయుగంధర్, దుర్గరాజు, వృత్తి విద్య ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ఎన్సిసి కేడట్లు యజ్ఞదర్, ముజాహిద్, రామ్ చరణ్, విద్యార్థిని కుసుమితాలు అబ్దుల్‌కలాంపైప్రసంగించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత అబ్దుల్ కలామ్

కడప మేజర్ న్యూస్ : జీవితమంతా శాస్త్రవేత్తగా, విద్యావేత్తగా సమాజ శ్రేయస్సు కోసం పాటుపడిన ఆదర్శప్రాయుడు,రాష్ట్రపతి పదవికే వన్నె తెచ్చిన మహనీయుడు, భారతరత్న, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నిర్దేశించిన మార్గంలో మనమందరం పయనించినపుడే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళులు అని ఎస్సెస్ హెచ్ ఆర్సీ ఏపీ స్టేట్ చైర్మన్ బుచ్చుర్ ఆరిపుల్లా, ఎస్ఎస్ జేఐసి హెచ్‌ఆర్సీ వ్యవస్థాపకుడు షా మహమ్మద్ పేర్కొన్నారు. ఆదివారం మాజీ భారత రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలామ్ జయంతిసందర్భంగా వారు ఘన నివాళులు అర్పించారు. యువత అబ్దుల్ కలామ్ స్ఫూర్తితో పయనించినపుడే దేశం శాస్త్ర రంగంలో అభివృద్ధి చెంది వసుధైక కుటుంబంలా వర్ధిల్లుతుందన్నారు.

బి కొత్తకోట, మేజర్ న్యూస్ :

బి. కొత్తకోట నగర పంచాయతీలో డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా స్థానిక వాకర్స్ ప్రాంగణంలో వాకర్స్ సభ్యులు ఆయన చిత్ర పటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాకర్స్ ప్రతినిధి క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ మనిషి ఎక్కడ జన్మించాడు ఏపరిస్థితులలో జన్మించాడు అన్నది కాదు ముఖ్యం ఎలా జీవించాడు, ఒడిదుడుకుల మధ్య ఎలా వికసింప జేసుకున్నాడు అన్నదానిలోనే ఉంటుందని ఔన్నత్యం అంతా ఆదర్శవంతమైన అబ్దుల్ కలాం జీవితం అందరికీ స్ఫూర్తి దాయకమన్నారు. విశ్వ మానవుడైన కలాం జయంతిని అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవంగా ప్రపంచం అంతా జరుపుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సకలా సాంబశివయ్య, నాగభూషణం, ఓలేటి ప్రసాద్, వాకా హరినాథ్ రెడ్డి, దేసు నరసింహులు, సైఫుల్లా, దేసు నందని, తదితరులు పాల్గొన్నారు.

బాల త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనం

– అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన కాశిభట్ల సాయినాథ్ శర్మ కుటుంబీకులు..

కమలాపురం మేజర్ న్యూస్ : దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా ఆదివారం ప్రారంభమయ్యాయి నియోజకవర్గమైన కమలాపురంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన అమ్మవారు మొదటి రోజున బాల త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు, ముందుగా అమ్మవారికి టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి కాశీభట్ల సత్య సాయినాధ శర్మ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని పట్టు వస్త్రాలను అందించారు, వీరికి ఆలయ మర్యాదలు మేళతాళాలతో అర్చకులు స్వాగతం పలికారు, ఈ పూజా కార్యక్రమంలో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండి సకాలంలో వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని సాయినాథ్ శర్మ ఆకాంక్షించారు, ఈయన ఆధ్వర్యంలోనే తొమ్మిది రోజులు పాటు ఈ ఆలయంలో దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి..

శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం

దువ్వూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన దువ్వూరులో దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి మొదటిరోజు ఆదివారము శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో భక్తులకుదర్శనమిచ్చారు. అమ్మవారినిచూడడానికిమండల కేంద్రమైనదువ్వూరుతోపాటుచుట్టు పక్కలగ్రామప్రజలు వచ్చి అమ్మ వారిని దర్శించుకున్నారు. వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అంద జేసినట్లుఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు లింగంపట్టాభిరామయ్య తెలిపారు.

పీలేరు సర్పంచ్‌ను సన్మానించిన జీవి శ్రీనాథ్ రెడ్డి

DISTRICT YOGASANA SPORTS COMPETITION

పీలేరు మేజర్‌న్యూస్ : పీలేరు సర్పంచ్ మాజీ శాసనసభ్యులు తిరుపతి తిరుమల దేవస్థానం పాలకమండలి మాజీ సభ్యులు జీవీ శ్రీనాథ్ రెడ్డి ఆదివారం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ జీనత్ షఫీకు 30 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉందని గతంలో మండల ఉపాధ్యక్షుడిగాను టెలికాం బోర్డు మెంబర్ గాను ఉన్నారని గతంలో జరిగిన పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థిగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపిక చేశారని అయితే కొన్ని కారణాలవల్ల హబీబ్ భాషా కు ఇచ్చారని ఆయనను 30 నెలలు సర్పంచిగా షఫీ 30 నెలలు సర్పంచిగా ఉండేలాగా ఒప్పందం కుదిరినందున హబీబ్ సర్పంచ్ కాలపరిమితి దాటడంతో షఫీ సర్పంచ్ బాధ్యతలు చేపట్టారని ఈ పంచాయతీ అభివృద్ధికి ఆయన అభివృద్ధిలో అభివృద్ధి పథంలో తీసుకెళ్లాటానికి నా సహాయ సహకారాలు ఉంటాయని జీవి శ్రీనాథ్ రెడ్డి తెలిపారు. అంతకు మునుపు దేవాలయావరణంలో యోగాసన కార్యక్రమం జరిగింది.

ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు

యర్రగుంట్ల మేజర్ న్యూస్ : జిల్లా వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్‌గా యర్రగుంట్లకు చెందిన షేక్ కరీముల్లాను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం పాఠకులకు విధితమే. శనివారం జిల్లా వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్గా ప్రమాణస్వీకారం చేసిన కరిముల్లా ఆదివారం జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి కి శాలువా బుకేతో చిన్నపాటి సత్కారం చేసి కృతజ్ఞతలు తెలిపారు.మొదటి నుండి పార్టీ కోసం కష్టపడుతూ,ఎమ్మెల్యేకి విధేయులుగా ఉన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ డైరెక్టర్ పదవి రావడానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ, ప్రభుత్వం నామీద నమ్మకంతో నాకిచ్చిన పదవిని సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్క కార్యకర్తకు కలుపుకొని పోతూ ప్రభుత్వ కార్యక్రమాలకు చేదోడు వాదోడుగా వుండి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.అలాగే ముస్లీం దర్గా,మసీదు ల వక్ఫ్ భూములు (ఆస్తులను) కాపాడుతానని తెల్పారు.ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కడప మేజర్‌న్యూస్ : హజరత్ మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరిం చుకొని కడప నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద సుభాన్ బాషా ఆధ్వర్యంలో గొప్ప నాతీయా మేహోఫిల్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషాతో పాటు, కులమతాలకు అతీతంగా పెద్ద ఎత్తున కడప నగర ప్రజలు పాల్గొన్నారు. అనంతరం నాతియా మేహఫిల్ కార్యక్రమం నిర్వహించిన కవులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త చూపించిన శాంతి మార్గంలో ప్రతిఒక్కరూ నడవాలన్నారు. మానవులంతా ఒక్కటే అని మహమ్మద్ ప్రవక్త బోధించారన్నారు. ఈ మాసంలో అన్నదానాలు, నాతియా మేహోఫిల్ కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు.

అట్టహాసంగా పూర్వపు విద్యార్థుల సమ్మేళనం

– గురువులను సన్మానించిన విద్యార్థులను అభినందించిన డిఈఓ రాఘవరెడ్డి

పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :

పోరుమామిళ్ల పట్టణంలోని విజయ హైస్కూల్ నందు 2000-01సంవత్సరం లో 10 వ తరగతి పూర్తిచేసు కున్నటు వంటివిద్యార్థిని విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని 23సంవత్సరాల తరువాత ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా వైస్సార్ కడప జిల్లా డిఇఓ రాఘవరెడ్డిపాల్గొనిఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకొని తమ బాధ్యతలు అయిపోయాయని భావించే ఈ రోజుల్లో గురువులను స్నేహితులను గుర్తుపెట్టుకొని పూర్వపు విద్యార్థుల సమ్మేళన నిర్వహించడం మంచి సంప్రదాయ మన్నారు.

Teacher's Honouring ceremo

ఎప్పుడు చిన్ననాటి స్నేహితులు గురువులను మళ్లీ గుర్తు చేసుకోవడమే కాకుండా అలనాటి మధుర జ్ఞాపకాలనుగుర్తుచేసుకోవడం మంచిది అన్నారు. అనంతరం విద్యా ర్థులు విజయహైస్కూల్ స్థాపకులు కీర్తిశేషులు కె. పెద్దిరెడ్డికి ఘనంగా నివాళులుఅర్పించిఆయనజ్ఞాపకాలనుస్మరించు కున్నారు. విద్యార్థులు తమ చిన్ననాటి ఘపకాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని అమీర్, కోదండ, విజయ్, రమణ, రమణారెడ్డి లు ముందుండి కార్యక్రమాన్ని విజయవంతం కావటానికి కృషి చేసారు.

పుస్తక పఠనంతో ఉజ్వల భవిష్యత్తు

పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : విద్యార్థులు గ్రంధాలయానికి వచ్చి పుస్తక పఠనం అలవరచుకుంటే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గ సభ్యులు ఖాసీం వల్లి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్ తెలిపారు. సెలవు రోజులలో విద్యార్థులను గ్రంధాలయానికి తీసుకరావడం ఎలా? అన్న అంశాన్ని ఛాలెంజ్ గా తీసుకొని వరుసగా ఐదవ ఆదివారం సైతం విద్యార్థులను గ్రంధాలయానికి తీసుకురావడంలో ఖాసీం వల్లి కృషి చేశారు. గ్రంధాలయ అధికారి ఆఫ్రిది సహకారంతో విద్యార్థులచే కథలు, దేశ నాయకుల జీవిత చరిత్రలు, తదితర పుస్తకాలు చదివిస్తున్నారు. ఈ సందర్భంగా ఖాసీంవల్లి మాట్లాడుతూ విద్యార్థులు భారతరత్న ఎ. పి. జె అబ్దుల్‌కలామ్‌నుఆదర్శంగా తీసుకొని ఉన్నత విద్యావంతులై ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులచే కథలు, మహానుభావుల జీవితచరిత్రలుచదివించి వారిచే తాము చదివిన విషయాలు మాట్లాడించారు. సెలవు దినాలలో విద్యార్థులు గ్రంధాలయానికి వచ్చి పుస్తకాలు చదవాలన్నారు. ప్రతిభ చూపే విద్యార్థులకు బహుమతులు ఇచ్చి ప్రోత్సహిస్తామని ఖాసీంవల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ పాఠకులు రంగనాయకులు, మున్న, ప్రసాద్, ఖదీర్ బాష తదితరులు పాల్గొన్నారు.

కార్డ్స్ బాలబాట డెవలప్మెంట్ ఆర్గనైజర్స్ శిక్షణ కార్యక్రమం

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : పోరుమామిళ్ల కేంద్రంగా బాల బాట డి ఓలకు శిక్షణ కార్యక్రమం విజన్ కోచింగ్ సెంటర్ లో నిర్వహించారు. ఈ శిక్షణలో పోరుమామిళ్ల, బి. కోడూరు మండలాలలో బాల బాటలలో డిఓలుగా పని చేయుచున్న 21మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి గుంటూరు నుండి బాల బాట డిప్యూటీ డైరెక్టర్ నాగేశ్వరరావు విచ్చేసి మాట్లాడుతూ కార్డ్స్ సంస్థను డా “పుల్లగూర. రంజన్ బాబు స్థాపించుట జరిగింది అని బాల బాట గ్రామీణ బాలల పాలిట వరం అని వివరించారు. విద్య ద్వారా అభివృద్ధి అనేది జరుగుతుంది అన్నారు కనుక గ్రామాలలోని పేద పిల్లలను చదివించుట కార్డ్స్ ఆశయం, లక్ష్యం అని తెలిపారు. అలాగే పిల్లలకు పాటలు, వ్యాయామము, బాల బాట నడిపే విధానం గురించి చెప్పారు. కార్యక్రమం అనంతరంబాలబాటడిఓలకు పెరటి తోటలపెంపకంలో భాగంగా 7రకాలతో కూడినకూరగాయలవిత్తనాలుప్యాకెట్స్(625)పంపిణిచేశారు. బాలబాట రిజినల్‌కోఆర్డినేటర్‌గాపనిచేస్తున్న జి. గుర్రయ్య రూరల్ క్రిస్టియన్ జూనియర్ కాలేజీ,ఫిరంగిపురం విద్యార్థి బి.లాజర్ బాలబాట డివోలు పాల్గొన్నారు

కార్యకర్తకు ఆర్థిక సహాయం

పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు రితేష్ రెడ్డి ఆదేశాల మేరకు పోరుమామిళ్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పోరుమామిళ్ల మండలం దమ్మనపల్లె పంచాయతీ ఈదుల పల్లె గ్రామానికి చెందిన సగిలి గురయ్యకు 10000/- శ్రీశైలం దేవస్థానం బోర్డు మాజీ మెంబర్ సీతా వెంకటసుబ్బయ్య సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు బ్రహ్మయ్య మండల తెలుగు యువత అధ్యక్షుడు సీత బాలాజీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు సగిలి గురయ్యా కుమారునికి ఉన్నత విద్య అభ్యసించుట కొరకై రితేష్ రెడ్డి ఈ ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు వారు తెలిపారు పార్టీ కొరకు కష్టపడి పనిచేసే వారికి తెలుగుదేశం పార్టీ అన్ని విధాల ఆదుకుంటుందని అలాగే ఎల్లవేళలా పార్టీలో అటువంటి వారికి గుర్తింపు ఉంటుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ రవి కృష్ణ కరిముల్లా శ్రీనివాసులు గురు ప్రసాద్ జనార్ధన్ లక్ష్మీనారాయణ సిద్దయ్య పాపయ్య తదితరులు పాల్గొన్నారు

చెన్నూరు బీజేపీ మండల అధ్యక్షునిగా గాడి భాస్కర్

చెన్నూరు మేజర్ న్యూస్: చెన్నూరు మండల బీజేపీ అధ్యక్షుడిగా గాడి భాస్కర్ ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు వంగల శశిబూషన్ రెడ్డి ప్రకటించినట్లు తెలిపారు.చెన్నూరు గ్రామానికి చెందిన గాడి భాస్కర్ గతంలో ఆర్‌ఎస్‌ఎస్‌లో చురుగ్గా పనిచేసి తనకు ఇచ్చిన బాధ్యతలను నిర్వహించారు. ఈ సందర్భంగా గాడి భాస్కర్ ఆదివారం విలేకరులతో మాట్లాడుతూతనమీద నమ్మకం తో నాకు మండల అధ్యక్షుడి బాధ్యతలు అప్పగిం చిన బీజేపీ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే నాకు మండల అధ్యక్షుడిగా పదవీ రావ డానికి సహకారాన్ని అందించిన జిల్లా అధ్యక్షులు వంగల శశి భూషణ్ రెడ్డి,కమలాపురం నియోజక ్వర్గ ఇంచార్జి రాంప్రసాద్ రెడ్డి,జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ భరత్ రెడ్డి,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.బీజేపీ పార్టీ నామీద పెట్టుకున్నా నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం బీజేపీ పార్టీ సిద్ధాంతాలను అనుసరిస్తూ మండలంలో బీజేపీ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయడమే లక్ష్యంగా పని చేస్తానని.ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే కాక మండలంలో బీజేపీ పార్టీని పటిష్టపరిచేందుకు శాయశక్తులా పనిచేస్తాన్నారు. మండలంలోని నాయకులను, యువతను కలుపుకుని మండల వ్యాప్తంగా బీజేపీ పార్టీబలోపేతంకృషిచేస్తానని చెప్పారు. అన ంత ్రంగాడిభాస్కర్‌నుబీజేపీ నాయకులు ,యువకులు అభిమానులు అభినందనలు తెలియజేశారు.

నేడు మాచనపల్లెలో బాబుతో నేను కార్యక్రమం

-హాజరుకానున్న టిడిపి ఇన్చార్జి సుధాకర్ యాదవ్ - మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి

దువ్వూరు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని మాచనపల్లె గ్రామంలో బాబుతో నేను అనే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బో రెడ్డి వెంకట రమణారెడ్డి తెలిపారు. ఆదివారం వెంకటరమణారెడ్డి గుడిపాడు లో మాట్లాడుతూ మాచనపల్లె గ్రామంలో బాబుతో నేను కార్యక్రమం నేడు సోమవారం సాయంత్రం 3 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో మాజీ చైర్మన్, మైదుకూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ హాజరుకానున్నట్లు తెలిపారు. కావున మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని రమణారెడ్డి తెలిపారు.

టిడిపి కన్వీనర్ రమణారెడ్డి

సిఎం సహాయానిధి కింద రూ 5 లక్షల ఆర్థిక సహాయం పంపిణీ

దువ్వూరు, మేజర్‌న్యూస్ : మండలంలోని సంజీవరెడ్డి పల్లె గ్రాస్తులు ఇరగంరెడ్డి శివమ్మ ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి పంపిణీ చేశారు. ఆదివారం ఆయన బాధిత కుటుంబ సభ్యులకు ఆ చెక్కును అందజేశారు. ఇరగంరెడ్డి శివమ్మ భర్త ఇరగంరెడ్డి వీర భాస్కర్ రెడ్డి ఇటీవల లివర్ సంబందించిన అనారోగ్యంతో హైదరాబాద్ లోని ఏఐజి హాస్పిటల్ లో చికిత్స చేయించుకుంటూ మరణించారు. శివమ్మ భార్య, కొడుకు, కూతురు సంతానం ఉన్నారు. ఈ కుటుంబం పెద్దదిక్కు కోల్పోయి దిక్కుతెలియని పరిస్థితిలో ఉండగా మైదుకూరు ఎమ్మెల్యే ఎస్. రఘురామిరెడ్డి దృష్టికి విషయం తెలియడంతో ఎమ్మెల్యే సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకోని వెళ్లి అనారో గ్యంతో మృతి చెందిన ఇరగంరెడ్డి వీర భాస్కర్ రెడ్డి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 5 లక్షల ఆర్థిక సహాయం అందేటట్లు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఈ 5 లక్షల రూపా యలు ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక సహాయం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి ఇరగంరెడ్డి శివమ్మకు ఎమ్మెల్యే తరపున ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే రఘురామి రెడ్డి కృషి వల్ల, ఎమ్మెల్యే ఆశీస్సులతో ఈ ఆర్థిక సహాయ ముఖ్యమంత్రి సహాయనిధి నుండి అంద ్చేయడం జరిగిందన్నారు. ఇందుకు రాష్ట్ర ముఖ్య మంత్రికి, ఎమ్మెల్యే రఘురామిరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జొన్నవరం వీరారెడ్డి, మాజీ సర్పంచ్ జొన్నవరం వీరలక్ష్మి రెడ్డి, ఇరగంరెడ్డి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఒంటిమిట్ట చెరువుకు సోమశిల వెనుక జలాలు విడుదల చేసిన మేడా

రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ : ఒంటిమిట్ట మండలంలోని కుడములూరు వద్ద సోమశిల వెనుక జలాల పంపు హౌస్ నుండి ఒంటిమిట్ట చెరువుకు రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున రెడ్డి నీటిని విడుదల చేశారు ముందుగా ఆయన స్థానిక నాయకులతో కలిసి పూజలు నిర్వహించే పంప్ హౌస్ వద్దబటన్‌నొక్కారుఅనంతరం విలేకరుల సమా ్ేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చొరవ తీసుకొని ఒంటిమిట్ట పంపు హౌస్ రిపేరు కొరకు 50 లక్షల రూపా యలు మంజూరు చేయడం జరిగిందన్నారు తాము కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను వివరించా మన్నారు కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి ఒంటిమిట్ట చెరువుకు సోమశిల వెనుక జలాల నీరు రావడానికి రిపేర్ కొరకై డబ్బులు మంజూరు చేయాలని కోరగా మొదటి విడతగా 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు మరలా రెండో పైప్లైన్ రిపేర్ కొరకు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు త్వరలో మంజూరైన వెంటనే త్వరగా పనులు పూర్తి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల వైఎస్‌ఆర్సిపి ప్రజాప్రతినిధులుసర్పంచులుఅధ్యక్షులు వైఎస్ ఆర్సిపికార్యకర్తలుఅధికారులు పాల్గొన్నారు.

ముఖరం చాంద్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో భారీగా చేరిన యువత

రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ : రాజంపేట పట్టణంలోని పద్మ ప్రియా కళ్యాణమండపం లో ఆదివారం జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు ముఖరం చాంద్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలోకి 150మంది యువతని జనసేన పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానం పలికారు ఈ సందర్బంగా మాట లాడుతూ యువత భవిష్యత్తుకు బాటలు వేయాలంటే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తోనే సాధ్యం.రాష్ట్రంలో యువత మొత్తం పవన్ కళ్యాణ్ ఆశయాలకు అండగా నిలబడి ఉందని చెప్పడానికి రాజంపేట యువతే నిదర్శనం వైసీపీ పార్టీకి 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజల చరమగీతం పాడడం ఖాయంస్వచ్ఛందంగా రాజంపేట యువత సుమారు 150 మంది జనసేన పార్టీలో చేరడం శుభ సూచికం.యువతకు అన్ని విధాలా అండగా నిలబడతాం.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ 2024లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం తథ్యం.అన్నారు ఈ కార్యక్రమంలో నందలూరు మాజీ జెడ్పిటిసి శివరామరాజు జనసేన పార్టీ లీగల్చల్ అధ్యక్షులు కరుణాకర్ రాజు ఉపాధ్యక్షులు కత్తి సుబ్బరాయుడు నగర అధ్యక్షులు పలుకూరు శంకర్ జనసేన పార్టీ సీనియర్ నాయకులు రామ శ్రీనివాస్ అప్పిగారి గోపాల్ జనసేన పార్టీ ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ లతీఫ్ షేక్ సలీం షేక్ ఇమ్రాన్‌నవాబ్‌సలీంషేక్‌మూస సింగమల రామ్మూర్తి ఉత్తరాది శివ అంకి శెట్టి మణి నగరిపాటి మహేష్ రెడ్డి ప్రసాద్ తదితర పాల్గొనారు.

చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా 'న్యాయానికి సంకెళ్లు' కార్యక్రమం

ములకలచెరువు, మేజర్‌న్యూస్ : ములకలచెరువు మండలంలోని దేవులచెరువు గ్రామంలో టిడిపి నాయకులు చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా న్యాయానికి సంకెళ్లు పేరిట నిరసన కార్యక్రమం ఆదివారం రాత్రి 7 గంటల నుంచి చేతులకు తాడు, రిబ్బను కట్టుకొని 5 నిమిషాలపాటు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారా లోకేష్ పిలుపు మేరకు న్యాయానికి ఇంకెన్నాళ్లీ సంకెళ్లని నినదించాలని, నిరసనలను సోషల్‌మీడియాలో పోస్ట్ చేయాలని తెలిపారు. చంద్రబాబు ధర్మపోరాటానికి మద్దతుగా నిలవాలని లోకేశ్ పిలుపునిచ్చారు.న్యాయానికి సంకెళ్లు బాబు కోసం మేము సైతం అంటూ బాబు వెంటనే విడుదల చేయాలని, బాబు ఆరోగ్యంపై మీద ప్రభుత్వం శ్రద్ధ పెట్టాలని నిరసన తెలిపారు. కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి, గుత్తికొండ త్యాగరాజు, మాజీ వైస్ ఎంపీపీ నరసింహారెడ్డి, బుడిగి శంకర, ఎర్రంరెడ్డి మస్తానప్ప, నారాయణ పాల్గొన్నారు.

చేతికి సంకెళ్లు ధరించి నిరసన తెలియజేస్తున్న టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి

జమ్మలమడుగు మేజర్‌న్యూస్ : న్యాయానికి సంకెళ్లు ధరించి నిరసన తెలియజేస్తున్న టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి అన్నారు ఆదివారం జమ్మలమడుగు ఆర్టీసీ బస్టాండ్ దగ్గర జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ రెడ్డి చేతికి సంకెళ్లు ధరించి నిరసన తెలిపారు.అనంతరం భూపేష్ రెడ్డి మాట్లాడుతూ నిత్యావసర ధరల పెంపు,పెట్రోల్,డీజల్, కరెంటు చార్జీల బాదుడు పేరుతో అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజల రక్తాన్ని జలగల పిలుస్తున్న జగన్ అంటే విరక్తి చెందిన ప్రజలు తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో ఏ కార్యక్రమంజరిగినాలక్షలాదిగా తరలివచ్చి చంద్రబాబు నాయడు సభలకు నీరాజనం పలకడం చూసి ఈ జగన్ రెడ్డి ఓర్వలేక చంద్రబాబు మీద స్కిల్ డెవలప్మెంట్ స్కాం అని తప్పుడు కేసు పెట్టి పైచాచిక ఆనందం పొందుతున్నాడు.ఇది ముమ్మాటికీ న్యాయానికి సంకెళ్లు వేయడమే అని అందుకు మేమంతా ఇలా సంకెళ్లు ధరించి నిరసన తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీనారాయణరెడ్డి,రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి , తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

- మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి
- మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు
- టిడిపి నేత మండపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి, , మేజర్‌న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే రమేష్ రెడ్డి,మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు

సుగవాసి ప్రసాద్ బాబు, నియోజవర్గం టిడిపి నేత మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారి ఆధ్వర్యంలో రాత్రి 7.00 గంటల నుండి 7.05నిమిషాల వరకు న్యాయానికి సంకెళ్లు కార్యక్రమం సందర్భంగా 5 నిమిషాల పాటు చేతులకు తాళ్లు, రిబ్బన్లతో సంకెళ్లు వేసుకోని నిరసన కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు , కార్య కర్తలతో కలిసి ఆదివారం తమ పార్టీ కార్యాల యంలో నిరసన కార్యక్రమాన్ని ఈ సందర్భంగా ప్రసాద్ బాబు, రాంప్రసాద్ రెడ్డి, రమేష్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి అధికారం లో వచ్చిన వెంటనే ప్రజా వేదికను కూల్చి యుద్ధం స్వామికి నాంది పలికారని అన్నారు. అది చంద్రబాబు అక్రమ అరెస్టుతో పరాకాష్టకు చేరిందన్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి భారత రాజ్యాం గాన్ని తుంగలో తొక్కి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని వారు విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా పెల్లుబికిన నిరసన సందర్భంగా చేపట్టిన దీక్షలతో కార్యకర్తలలో నూతన ఉత్తేజాన్ని కలిగిస్తుంది అన్నారు. కార్యక్రమాలలో టిడిపి శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బి.కొత్తకోట, మేజర్‌న్యూస్ : బి. కొత్తకోట మండలం గట్టు గ్రామ పంచాయితీలో టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు, రిమాండ్ ను ఖండిస్తూ ఆయనకు మద్దతుగా న్యాయానికి సంకెళ్లు కార్యక్రమంలో భాగంగా నిరసన చేపట్టారు. ఆదివారం రాత్రి తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ ఆదేశాలతో బి.కొత్తకోట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రాజంపేట పార్లమెంట్ బీసీ కార్యదర్శి మొటుకు శివ, క్లస్టర్ ఇంఛార్జి కనకంటి ప్రసాద్, ఆధ్వర్యంలో న్యాయానికి సంకెళ్లు పేరుతో చేతులకు నల్ల రిబ్బన్లతో సంకెళ్లు వేసుకొని నిరసన తెలియజేశారు. చంద్రబాబు ఆరోగ్యం బాగుండాలని,ఆయన తొందరగా బయటకు రావాలని నినాదాలు చేసి ఆయనకు సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సిద్ధప్పనాయుడు, గట్టు ఆంజనేయులు, బయప్ప గారిపల్లి గ్రామ అధ్యక్షుడు రవీంద్ర, గట్టు గ్రామ అధ్యక్షుడు రెడ్డన్న, టీడీపీ నాయకులు రఘుపతి నాయుడు, మహబూబ్ భాష, తాతప్ప, రంగారెడ్డి, మొటుకు శంకర, అంజనప్ప, గోవిందు, నాగరాజు, హనుమంతు, వెంకటరమణ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ములకలచెరువు, మేజర్ న్యూస్ : ములకలచెరువు మండల కేంద్రంలో టిడిపి నాయకులు చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా న్యాయానికి సంకెళ్లు పేరిట నిరసన కార్యక్రమం ఆదివారం రాత్రి 7 గంటల నుంచి చేతులకు తాడు, రిబ్బను కట్టుకొని 5 నిమిషాలపాటు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారా లోకేష్ పిలుపుమేరకు న్యాయానికి ఇంకెన్నాళ్లీ సంకెళ్లని నినదించాలని, నిరసనలను సోషల్‌మీడియాలో పోస్ట్ చేయాలని తెలిపారు. చంద్రబాబు ధర్మపోరాటానికి మద్దతుగా నిలవాలని లోకేశ్ పిలుపునిచ్చారు.న్యాయానికి సంకెళ్లు బాబు కోసం మేము సైతం అంటూ బాబు వెంటనే విడుదల చేయాలని, బాబు ఆరోగ్యంపై మీద ప్రభుత్వం శ్రద్ధ పెట్టాలని నిరసన తెలిపారు. కార్యక్రమంలో కె.వి రమణ, రామాంజులు,కాలా మహేష్, కేశవ, సుధాకర్ నాయుడు, వెంకటస్వామి,బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి, గుత్తికొండ త్యాగరాజు, మాజీ వైస్ఎంపీపీనరసింహారెడ్డి,బుడిగి శంకర, ఎర్రంరెడ్డి మస్తానప్ప, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మైదుకూరు మేజర్ న్యూస్ : తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబు గారి అక్రమ అరెస్టులో భాగంగా మైదుకూరు నియోజకవర్గం ఇంచార్జ్ పుట్టాసుధాకర్ యాదవ్ గారి ఆదేశాల మేరకు చాపాడు మండలం అయ్యవారిపల్లె గ్రామంలో జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి పి. మునిశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో, నేడు న్యాయానికి సంకెళ్లు పేరిట వినుత్వత నిరసనను తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి లోకేష్ పిలుపు మెరకు ఈ వాల రాత్రి 7.00 గంటల నుండి 7.30 వరకు చేతులకు తాడు, రిబ్బన్, కట్టుకొని అయ్యవారిపల్లె గ్రామంలో నిరసన చేపట్టినాము. ఇప్పటికైనా ఈ సైకో సిఎం,ప్రతిపక్ష నాయకుడు నారాచంద్రబాబు గారి ఆరోగ్యం పై ద్రుష్టి పెట్టి, ఆయనకు మెరుగైన వైద్యం కొరకు ప్రైవేట్ డాక్టర్లు వైద్యం చేయుటకు అనుమతి ఇవ్వాలసినదిగా కోరుతున్నాము. అయ్యవారిపల్లె సర్పంచ్ కె.రహంతుల్లా, ఉప సర్పంచ్ నాగన్న, గ్రామ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు, మహిళలు, పెద్దయత్తున పాల్గొన్నారు.

యర్రగుంట్ల మేజర్ న్యూస్ : తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబు అక్రమ అరెస్టులో భాగంగా జమ్మలముగు టీడీపీ ఇన్చార్జి భుపేష్ సుబ్బరామి రెడ్డి ఆదేశాల మేరకు యర్రగుంట్ల తెలుదేశం పార్టీ కార్యాయలయంలో, నేడు న్యాయానికి సంకెళ్లు పేరిట వినుత్వత నిరసనను తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి లోకేష్ పిలుపు మెరకు ఆదివారం రాత్రి 7.00 గంటల నుండి 7.30 వరకు చేతులకు తాడు, రిబ్బన్, కట్టుకొని నిరసన చేపట్టారు. ప్రతిపక్ష నాయకుడు నారాచంద్రబాబు ఆరోగ్యం పై ద్రుష్టి పెట్టి, ఆయనకు మెరుగైన వైద్యం కొరకు ప్రైవేట్ డాక్టర్లు వైద్యం చేయుటకు అనుమతి ఇవ్వాలసినదిగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని పార్టీ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నమండెం మేజర్ న్యూస్: టీడీపీ పార్టీ ఆదేశాల మేరకు రాయచోటి నియోజక టీడీపీ ఇంఛార్జి రమేష్ కుమార్ రెడ్డి సూచన మేరకు న్యాయానికి సంకెళ్లు కర్యక్రమంలో బాగంగా చిన్నమండెం మండలం చాకిబండ గ్రామంలో గ్రామ అధ్యక్షుడు అమానుల్లాఅధ్వర్యంలో జరిగినది.మండల పార్టీ అధ్యక్షుడు నరసిం హారెడ్డి,మల్లూరు వెంకటాద్రి, మాజీ వైస్ సర్పంచ్ ఖాదర్ బాషా,నియామత్, సాయాబ్ పీర్,కుర్వపల్లి వెంకటరమణ, కరీం, హర్షద్, మహమ్మద్ రఫీ, అక్రమ్, కే రెడ్డయ్య, సురేష్, వెంకట రామి రెడ్డి, రెడ్డెప్ప రెడ్డి,అక్కుల్ రెడ్డి,కురవపల్లి నాగేశ్వర, జాబీర్, వెంకటేశ్వర్లు, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు

శ్రీశ్రీశ్రీ అంకాలమ్మ తల్లి దేవస్థానంలో దసరా నవరాత్రి ఉత్సవాలు

సిద్ధవటం మేజర్ న్యూస్ : సిద్ధవటం గ్రామం దిగవపేట గాండ్లపాలెం నందు వెలసిన శ్రీశ్రీశ్రీ అంకాలమ్మ తల్లి దేవస్థానం నందు దసరా నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా తొమ్మిది రోజులు అమ్మవారు వివిధ రూపాలలో భక్తులకు దర్శనము ఇవ్వనున్నారు మొదటి అవతారం కన్యకా పరమేశ్వరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అంకాలమ్మ అమ్మవారు గత 100 సంవత్సరముల కాలం నుండి వెలసి భక్తుల యొక్క కోర్కెలు తీర్చే చల్లని తల్లిగా అలాగే గ్రామానికి కాపాడే ఆరాధ్య దైవంగా మండలానికి మంచి చేసే తల్లిగా కీర్తి గడించారు. సిద్ధవటం మండల ప్రజలందరూ కూడా ఈ నవరాత్రి ఉత్సవాల్లో భాగస్వాములై తల్లియొక్కచల్లని ఆశీర్వాదాలు పొందవలసినదిగా కమిటీ సభ్యులు తెలిపారు. కావున భక్తులందరూ ఉదయం తొమ్మిది నుంచి జరిగే రోజువారి ఉత్సవాలను వివిధ రకాల కార్యక్రమాలను విజయవంతం చేయవలసినదిగా తెలిపారు.

రైల్వే కోడూరు ఎస్సై నాయక్ పల్లె నిద్ర

రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ : రైల్వే కోడూరు మండలం ఓబనపల్లి అరుంధతివాడ గ్రామంలో ఎస్సై నాయక్ పల్లె నిద్ర కార్యక్రమం శనివారం నిర్వహించారు .ఆ గ్రామంలో ప్రజలందరూ కలిసిమెలసి ఉండాలని అక్కడ స్థానికులుకు తెలిపారు.అందరూ మంచి నడవడికతో మెలగాలని వారికి సూచించారు.ఇల్లీగల్‌కార్యకలాపాలకుచాలాదూరంగా ఉండాలని గ్రామంలోని ప్రజలందరికీ తెలియజేసారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బాలా త్రిపుర సుందరి అలంకారంతో అమ్మవారు

లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ : దసరా మహోత్సవంలో భాగంగా నవరాత్రులు లో భాగంగా ఆదివారం మొదటిగా బాల త్రిపుర సుందరి అలంకారంతో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు అర్చకుడు హరినాధ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి పూజలు నిర్వహిం చారు. తొమ్మిది రోజులు పాటు అమ్మవారు రోజుకు ఒక్కొక్క అలంకారంతో భక్తులకు దర్శనమిస్తుందని అర్చకుడు హరినాధ స్వామి తెలిపారు. చివరి రోజున అమ్మవారు పురవీధుల గుండా ఊరేగింపు జరుగుతుందని ఆయన తెలిపారు.

మిలాదు నబి మాసంలో బార్కీ పుణ్యఫలం

కడప మేజర్‌న్యూస్ : మిలాదు నబి మాసంలో పేదలకు బార్కీ అన్న వితరణ పుణ్యఫలం అని అల్లా కృపకు పాత్రులవుతారని షా మానవ హక్కుల రాష్ట్ర ఛైర్మన్ బుచ్చుర్ ఆరిపుల్లా పేర్కొన్నారు.28 వ డివిజన్ నాయకుడు షామిర్ ఆధ్వర్యంలో ఆదివారం బార్కీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో బుచ్చుర్ ఆరిపుల్లా తో పాటు ఇంటర్నేషనల్ షా హ్యూమన్ రైట్స్ వ్యవస్థాపకుడు షా మహమ్మద్,టీడీపీ నాయకుడు జి.లక్ష్మిరెడ్డి పాల్గొని పేదలకు అన్న వితరణ చేసిన షామిర్ ను అభినందించారు

చంద్రబాబు అరెస్టు సహేతుకం కాదు

- మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి

ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ : గవర్నర్ అనుమతి లేకుండా, ఎఫ్ఐఆర్ లో పేరు లేకుండా ఒక రాష్ట్ర ప్రతిపక్ష నేత అయిన చంద్రబాబు నాయుడు ను అరెస్టు చేయడం సహేతుకం కాదని బిజెపి నేత, మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక గోపీకృష్ణ హైస్కూల్ నందు ఆయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హత్య కేసులో 8వ ముద్దాయిగా ఉన్న కడప ఎంపీ అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేయడానికి వెళ్లిన సిబిఐ అధికారులను ఏ విధంగా వైసీపీ నేతలు అడ్డుకున్నారో ప్రజలందరికీ తెలుసని, విజయసాయిరెడ్డి అల్లుడు లిక్కర్ స్కాంలో ప్రధాన ముద్దాయి అని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ లో పెద్ద స్కాం ఏదైనా ఉందంటే అది లిక్కర్ స్కాం అని, సీసాలలో నాటు సారాయి పోసి ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వమే అమ్ముతూ ప్రజల ప్రాణాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందని విమర్శించారు. అమరావతి రాజధాని కేసు సుప్రీంకోర్టులో నడుస్తున్న అవేవీ లెక్కచేయకుండా వైసీపీ మంత్రులు విశాఖకు రాజధానికి తరలిస్తున్నామని బాహాటంగా చెప్పడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. బిజెపి అధిష్టానం వైసిపిని దూరంగా పెడుతుంది అంటే వచ్చే ఎన్నికల్లో టిడిపికిదగ్గరవుతుందని,అందుకు నిదర్శనంగానే ఇటీవల ఏపీ, తెలంగాణ బిజెపి అధ్యక్షులను, టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌నాయుడు లతో అమిత్ షా మాట్లాడటం చూస్తేబాహాటంగానేటిడిపితో బిజెపి కలవబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి కృష్ణ ప్రదీప్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు భూమి రెడ్డి భాస్కర్ రెడ్డి,బిజేవైఎంరాష్ట్రనాయకులు నరేష్ కుమార్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

కడప జిల్లా
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు రూరల్. టౌన్,అర్బన్

అన్నమయ్య జిల్లా
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం, పెద్దమండ్యెం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522

రాష్ట్ర టోర్నీలో పులివెందుల విజయం సాధించడం ఆనందకరం : వైఎస్ అభిషేక్ రెడ్డి

పులివెందుల మేజర్‌న్యూస్ : నిత్యం మానసిక ఒత్తిడికి గురవుతూ విధులు నిర్వహించే పాత్రికేయులకు క్రీడలు చాలా అవసరమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శి వైయస్ అభిషేక్ రెడ్డి అన్నారు. పులివెందులలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో జేశాప్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి జర్నలిస్టుల షటిల్ టోర్నమెంట్ కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి జర్నలిస్టుల క్రీడా పోటీలకు పులివెందుల మొదటి సారి వేదిక అవడం అందులో పోటీలకు ఆతిథ్యమిస్తున్న కడప జిల్లాకు చెందిన పులివెందుల జట్టు గెలవడం సంతోషంగా ఉందన్నారు. క్రీడా పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టు పులివెందులకు రావడం తమకు సంతోషకరమైన పరిణామం అన్నారు. రన్నరప్ గా తూర్పు గోదావరి నిలవడం అలాగే మూడవ స్థానం లో వెస్ట్ గోదావరి నిలవడం సంతోషం అన్నారు.

ఈ కార్యక్ర మంలో పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప , సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి లు మాట్లాడుతూ జర్నలిస్ట్ లు భవిష్యత్‌లో ఏ కార్యక్రమం నిర్వహించుకున్న తమ వంతు సహాయసహకారాలు అందిస్తామన్నారు. అనంతరం వైఎస్సార్సీపీనాయకులు వేముల రాము మాట్లాడుతూవృత్తిలో నిత్యం మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటూ క్షణం క్షణం వార్తా సేకరణ కోసం పాటుపడే జర్నలిస్టులకి క్రీడల ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు ఒత్తిడికి గురి అవ్వకుండా ఉపశమనం కలిగిస్తాయి అని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను జేసాప్ నాయకులు మరియు పులివెందుల జర్నలిస్టులు శాలువా కప్పి మెమొంటోలిచ్చి సన్మానించారు. అంతకు మునుపు రూరల్ సీఐ బాల మద్దిలేటి, లింగాల ఎస్ఐ రవికుమార్ ఫైనల్, మూడవ స్థానం కు జరిగిన మ్యాచ్ లకు టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెశాప్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్,టోర్నీ కన్వీనర్ రమణారెడ్డి , టోర్నీ చైర్మన్ భూమి రెడ్డి శ్రీనాథ్ రెడ్డి ,రాష్ట్ర ఉపా ధ్యక్షులు రాజు , వెంకటరెడ్డి , సుబ్బారెడ్డి తో పాటు జేశాప్ నాయకులు పులివెందుల జర్నలిస్టులు , తదితరులు పాల్గొన్నారు.

హెూరాహెూరి పోటీలో విజేత పులివెందుల : మొత్తం 25 జిల్లాల కి సంబంధించి 20 జట్లు పాల్గొన్నాయి. ఈ రోజుజరిగినఫైనల్ పోటీలలో అతిథ్య జట్టు పులివెందుల గెలుపొంది విజేత గా నిలిచింది. అలాగే మూడవ స్థానం కోసం జరిగిన పోటీలో తూర్పు గోదావరిపైనెల్లూరుగెలుపొందిమూడవ స్థానం దక్కించు కుంది. అనంతరం టోర్నికి అంపైర్‌గా వ్యవహరించిన సివి రమణారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, బాల అంకన్న, సూరి, ఫ్రాన్సిస్ రవికుమార్ లను జేశాప్ అధ్వర్యంలో సన్మానించారు.

సూర్య
పారకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
చిత్తూరు, తిరుపతి జిల్లాలు
7672042522
ఈ నెంబర్లకు సంప్రదించండి

న్యాయానికి సంకెళ్లు ఎన్నాళ్లు

నిరసన కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు లేబాక నాగేశ్వర్ రెడ్డి..

వల్లూరు మేజర్‌న్యూస్ : చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పిలుపుమేరకు న్యాయానికి సంకెళ్లు ఎన్నాళ్లు అనే కార్యక్రమాన్ని మండల పరిధిలోని వల్లూరులో ఆదివారం రాత్రి నిర్వహించారు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గ ఇంచార్జి పుత్తా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో, వల్లూరు మండల టిడిపి అధ్యక్షులు లేబాక నాగేశ్వర రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసి చేతులకు సంకెళ్లు వేసుకొని నిరసన చేశారు. వల్లూరు గ్రామంలో నిరసన కార్యక్రమం గాంధీ విగ్రహం వద్ద వరకు చేరుకుంది, ఈ సందర్భంగా లేబాక నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అక్రమ కేసులు దౌర్జన్యాలకు కాలం చెల్లె రోజులు దగ్గర పడుతున్నాయన్నారు, వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు చమరగీతం పాడుతారన్నారు. ప్రభుత్వంలో ఉన్నాం కదా అని చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి వైసీపీ వర్గం తమాషాలు చూస్తున్నారని ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారన్నారు, రాష్ట్ర ప్రజలు ఎప్పుడు ఎన్నికలు జరిగినా తెలుగుదేశం పార్టీని గెలిపించి తీరుతారని అన్నారు, అక్రమ కేసులకుభయపడే నాయకుడు చంద్రబాబు కాదని తెలిపారు, వచ్చే ఎన్నికల్లో టిడిపి ఘనవిజయం సాధించి ప్రజలకు అండగా తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు యారాసు రామ సుబ్బారెడ్డి, గడికోట సుధాకర్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, మండల టిడిపి కార్య నిర్వాహ కార్యదర్శి రామచంద్రారెడ్డి, దిగుపల్లి టిడిపి నాయకులు మధుసూదన్ రెడ్డి, కమలాపురం నియోజకవర్గం టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు పుల్లగూర శ్రీనివాసులు, కడప పార్లమెంట్ టిడిపి ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శ వెంకట సుబ్బరాయుడు, కడప పార్లమెంట్ తెలుగు యువత సెక్రటరీ కొప్పల చిట్టిబాబు, మండల టీడీపీ ఎస్సీ సెల్ టిడిపి అధ్యక్షులు మద్దూరి సురేష్, కొప్పోలి సర్పంచ్ భర్త పెంచలయ్య, గంగయ్య పల్లి టీడీపీ బూత్ కన్వీనర్ మామిళ్ళ చెన్నారెడ్డి, కుమార్నపల్లి టిడిపి నాయకులు ఎల్లారెడ్డి, రాజేష్, భాస్కర్, ఇసుకపల్లి వెంకటసుబ్బారెడ్డి, ఓబులేష్ యాదవ్, మునీంద్ర,టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పసుపు అలంకరణలో అమ్మవారు

ములకలచెరువు,మేజర్‌న్యూస్ : ములకలచెరువు మండల కేంద్రంలో ఆదివారం దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్థానిక పేటీఎం రోడ్డులో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి పసుపు అలంకరణ మరియు కుంకుమార్చనతో ప్రత్యేక అలంకరణగా చేసి ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

చట్టం..! నీ చుట్టమా జగన్

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ : చట్టం! నీ చుట్టమా జగన్ అని నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్ ప్రశ్నించారు. ఒక వ్యక్తిని నిర్దాక్షిణ్యంగా నిర్భంధించి, అతనిపై పెట్టిన అక్రమ కేసులు వాయిదాలు వేయడం వల్ల ఆ కేసులో యేమైనా పురోగతి వుంటుందా అని ప్రశ్నించారు. ఆ వ్యక్తిపై పెట్టిన కేసులు విచారించకుండా తమ పైశాచికానందం కోసం అక్రమంగా నిర్భంధించి కాలయాపన చేయడం వల్ల ఉపయోగ మేంటని, చట్టాలనేవి ప్రజలకు తోడుగా వుండాలిగానీ, అవకాశవాదుల చేతిలో కీలుబొమ్మలు కారాదని వివరించారు. మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పై పెట్టిన అక్రమకేసులపై రాష్ట్ర ప్రజలే కాకుండా ప్రపంచం నలుమూలల వున్న తెలుగువారందరూ ముక్తకంఠంతో ఖండిస్తూ నిరసన తెలుపుతున్న నేపథ్యంలో, జైలులో సరైన వైద్యసదుపాయాలు కల్పించకుండా, ఆయన ఆరోగ్యాన్ని క్షీణింపజేసి హతమార్చడానికి కుట్ర పన్నుతున్న ఈ వైసిపి ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధిచెప్పాలని పట్టణ నందమూరి యువ సేవా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన వరుస నిరసన దీక్షలలో భాగంగా ఆదివారం 36 వ రోజు ఆధునిక సమాజానికి ఆదర్శంగా నిలిచిన భారతదేశ మాజీ రాష్ట్రపతి, క్షిపణి శాస్త్రవేత్త, మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా, భారతరత్న డాక్టర్ ఏ.పి.జె.అబ్దుల్ కలామ్ 92 వ జయంతిని పురస్కరిం చుకుని ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి, నారా చంద్రబాబు నాయుడు నిర్దోషిగా బయటకు రావాలని బాబు తో మేము అంటూ ప్ల కార్డుల(ప్రకటన పత్రాలు)తో నిరసన తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ లీగల్ సెల్ రాష్ట్రప్రధానకార్యదర్శి సి.గుర్రప్పయాదవ్, తెలుగుదేశంపార్టీ కడప పార్లమెంటరీ మైనారిటీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి టప్పా మహబూబ్ బాష, పట్టణ సిబిఎన్ ఆర్మీ ఇన్చార్జ్ సిజె.వెంకట సుబ్బయ్య, కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ కార్యదర్శి సి.సిద్ధయ్య, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, కడప పార్ల మెంటరీ తెలుగుదేశంపార్టీ యస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి యమ్. మల్లికార్జున, నందమూరి యువసేవాసమితి కార్యదర్శి గంగుల చైతన్యకృష్ణారెడ్డి,నరాలనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరులో ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు

చెన్నూరు మేజర్న్యూస్: మండల కేంద్రమైన చెన్నూరు లో శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి ఆలయం,శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఉదయం నుంచి ప్రారంభ మయ్యాయి. చౌడేశ్వరి ఆలయంలో మూల విరాట్ అమ్మవారికి ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు గణపతి పూజ,అమ్మవారికి ప్రత్యేక అభిషేక పూజలు కుమార్చనతో పూజలు నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుంచి అమ్మవారికి శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారాన్ని ఏర్పాటు చేశారు. తొలి రోజు కావడంతో అమ్మవారి అలంకారాన్ని దర్శించుకోవడానికి పెద్ద ఎత్తున భక్తులు పోటెత్తారు.బ్రాహ్మణ వీధిలో ఉన్న శ్రీ వాసవి కనకా పర మేశ్వరి ఆలయంలో ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం దగ్గర నుంచి ఆర్యవైశ్యులు వాసవి మాత కలశంతో దంపతుల చేతులమీదుగా దేవస్థానం వరకు ఊరేగింపుగా వచ్చారు.అనంతరం అమ్మవారికి దీక్షాబంధన అలంకారం నిర్వహించారు. అమ్మవారినీ దర్శించుకున్న భక్తులకు నిర్వాహకులు ప్రసాదాలు అందజేశారు. రాత్రి వాసవి కన్యకా పరమేశ్వరి దేవి శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చారు.చెన్నూరుతో పాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు చౌడేశ్వరి దేవి,వాసవి కన్యకా పరమేశ్వరి దేవిని భక్తులు దర్శించుకున్నారు.ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక క్యూ లైన్,చలువపందిళ్లుఏర్పాటు చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

రాష్ట్ర ప్రజానీకానికి మంచి చేసిన నారా చంద్రన్నకు సైకో జగన్ వేశాడు న్యాయానికి సంకెళ్లు

చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ.. న్యాయానికి ఇంకెన్నాళ్లు సంకెళ్లు అంటూ రెడ్యం సోదరుల ఆధ్వర్యంలో నిరసన

మైదుకూరు మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకం కోసం అహర్నిశలు కృషి చేసి మంచి చేసిన తెదేపా జాతీయ అధ్యక్షుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడును సాక్షాలు ఆధారాలు లేని కేసుల్లో ఇరికించి అక్రమంగా జైలుకు పంపడమే కాక జైల్ లో చంద్రబాబుకు డీహైడ్రేషన్ కు గురైనా శరీరం దద్దుర్లు, పొక్కులు వచ్చినా ఐదు కిలోల బరువు తగ్గి కిడ్నీలకు ప్రమాదం ఏర్పడే అవకాశాలు ఉన్నా ఆస్పత్రికి తరలించకుండా వేధిస్తున్నందుకు నిరసనగా తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు పిలుపు మేరకు ఖాజీపేట మండలం దుంపలగట్టు లోని రెడ్యం స్వగృహం వద్ద తెదేపా రాష్ట్ర సీనియర్ నేత, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, తెలుగు మహిళా జిల్లా మాజీ ఉపాధ్యక్షురాలు రెడ్యంలక్ష్మీప్రసన్న, తెదేపా సీనియర్ నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచి రెడ్యంఅరుణా దేవి ల ఆధ్వర్యంలో రెడ్యం కుటుంబం ఆదివారం సాయంత్రం 7 గంటల నుండి 07:05 నిమిషాలకు చేతులకు నల్ల రిబ్బన్లతో సంకెళ్లు వేసుకుని, న్యాయానికి సంకెళ్లు అనే ప్లకార్డులు చేతపట్టి ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించి పెద్ద ఎత్తున తెదేపా శ్రేణులు పాల్గొని తీవ్ర నిరసన ఆవేదన వ్యక్తపరిచారుఅనంతరం రెడ్యం మాట్లాడుతూ.. 14 సంవత్సరాలు జనరంజకంగా రాష్ట్రాన్ని పాలించిన చంద్రబాబు ప్రజల్లో ఉంటే తమకు అధికారం పగటికలేనని భావించిన జగన్ ఎలాంటి సాక్షాలు ఆధారాలు లేని కేసులో చంద్రబాబు ను జైలుకు పంపారని, జైల్లో కూడా పూర్తి అనారోగ్యంగా ఉన్నప్పటికీ ఆసుపత్రికి పంపకుండా ఆయన ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని రెడ్యం ఆందోళన వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా రెడ్యం కన్నీరు మున్నీరుగా విలపించారు. చంద్రబాబుతో తనకు 39 సంవత్సరాల అనుబంధం ఉందని అలాంటివ్యక్తికిఇలాజరగడం తాను జీర్ణించుకోలేక పోతున్నాననిరెడ్యంవాపోయారు. ఈ కార్యక్రమంలో తెదేపా శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నాయి.

పురాతన ఆలయంలో దసర శోభ

ప్రత్యేక అలంకరణలో పార్వతి దేవి అమ్మవారు

రాజుపాళెం మేజర్ న్యూస్: జిల్లాలోనే ప్రసిద్ధి గాంచిన వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి ఆలయ సమీపంలోని పురాతన శ్రీ భీమిలింగేశ్వర స్వామి ఆలయంలో దసరా శరన్న వరాత్రులు అంగరంగ వైభవంగా నిర్వహిం చేందుకు దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు ఇక్కడ వెలిసిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి శ్రీ వీరభద్ర స్వామి శ్రీ భీమ లింగేశ్వర స్వామి పార్వతిదేవి అమ్మవారు ప్రత్యేక పూజలు అందుకుంటున్నారు ఆదివారం రాత్రి దసరా ఉత్సవాల్లో భాగంగా పార్వతి దేవి అమ్మవారిని శ్రీ రాజ రాజేశ్వరి దేవిగా అలంకారం చేశారు దేవస్థానం చైర్మన్ విజయలక్ష్మి ఈవో బి.వి నరసయ్య మండల వైసిపి నాయకుడు కానాల బలరామిరెడ్డి ఆధ్వర్యంలో ఉదయం నుండి స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. శ్రీదేవి శరన్నవరాత్రుల్లో భాగంగా 16నసోమ వారం శ్రీ భవానీ దేవి అలంకారం 17న మంగళ వారం శ్రీ అన్నపూర్ణ దేవి అలంకారం 18న బుధవారం శ్రీ గజలక్ష్మి దేవి అలంకారం 19న గురువారం శ్రీ వనవిహారిణి దేవి అలంకారం 20న శుక్రవారం శ్రీ సరస్వతి దేవి అలంకారం 21న శనివారం శ్రీ ధనలక్ష్మి దేవి అలంకారం 22న ఆదివారం శ్రీ దుర్గా దేవి అలంకారం 23న సోమవారం విజయదశమి సందర్భంగా శ్రీ పార్వతి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తారు అదేరోజు సాయంకాలం 5గంటల నుండి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి శ్రీ సంజీవరాయ స్వామి గంగ గౌరీ సమేత శ్రీ భీమలింగేశ్వర స్వామి వారి శమీ వృక్ష దర్శనం అనంతరం గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు అదేరోజు శ్రీ మహిషాసుర మర్దని అలంకార బృందం వారిచే దసరా వేషధారణతో డప్పుల వాయిద్యాలతో ప్రదర్శన కార్యక్రమం ఉంటుందని తెలిపారు ఈ ఉత్సవంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనాలని కోరారు

ప్రజా ప్రతినిధుల పరస్పర సహకారంతోనే అసాంఘిక కార్యక్రమాల నిర్మూలన సాద్యం... వైసిపి మహిళా నేతలు

ప్రొద్దుటూరు మేజర్న్యూస్: పట్టణ ప్రజలు పోలీసులు, ప్రజా ప్రతి నిధుల పరస్పర సహకారం తోనే అసాంఘిక కార్యక్రమాల నిర్మూలన సాద్యమని ప్రొద్దుటూరు వైసీపీ మహిళ అధ్యక్షురాలు కోనేటి సునంద, మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, ఆప్కాబ్ చైర్ పర్సన్ మల్లెల ఝాన్సీరాణి, పద్మశాలీ కార్పోరేషన్ చైర్ పర్సన్ జింకా విజయలక్ష్మి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రొద్దుటూరు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డా అని ఇటీవల చర్చనీయాంశంగా మారడం బాధాకరమన్నారు. దీని నుండి ప్రొద్దుటూరు పట్టణాన్ని రక్షించడానికి ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు కలిసి ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ కు వినతిపత్రం అందించారని, ప్రొద్దుటూరు లోనిపేద, మధ్యతరగతి మహిళల కోసం ఈ కార్యక్రమం తలపెట్టామన్నారు. ప్రొద్దుటూరు పోలీసులు ఈ విషయములో కఠినంగా వ్యవహరించి అసాంఘిక కార్యక్రమాలను రూపుమాపుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలు కూడా వారి పరిధిలో ఈ కార్యక్రమాలు జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఎమ్మెల్యే రాచమల్లు చేతుల మీదుగా ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రొద్దుటూరు మేజర్న్యూస్ : స్థానిక పట్టణంలోని అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ ట్రేడ్ పేర్ ఎగ్జిబిషన్ ను శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఎగ్జిబిషన్ కాంట్రాక్టర్ సిద్ధా వెంకట్రామిరెడ్డి ఎమ్మెల్యే రాచమల్లు సూచనల మేరకు ప్రవేశం ఉచితంగా అందించారు. జయింట్ వీల్, టోలీటోలా, ట్రైన్, మసాలా అప్పడం, స్మోక్ బిస్కెట్ వంటి తదితర తినుబండారాలు, వివిధ రకాల ఆట విడిది సాధనాలను ఏర్పాటు చేశారు. ప్రజలు ఉచిత ప్రవేశం కావడంతో పెద్ద ఎత్తున పాల్గొని వీక్షించారు.

జగనన్న ఆరోగ్య సురక్ష విజయవంతం...

తంబళ్లపల్లి, మేజర్ న్యూస్ :

తంబళ్లపల్లి మండలంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఆదేశాలతో ప్రజా ప్రతినిధులు ,వైద్య సిబ్బంది సహకారంతో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు విజయవంతం కావడం అందరి సమిష్టి కృషేనని కోసువారిపల్లి మెడికల్ ఆఫీసర్ అనుపమ కొనియాడారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ 11 సచివాలయాల పరిధిలో గ్రామీణ ప్రాంతాలలోని రోగులకు స్థానికంగా వైద్య సేవలు అందించడం ఆత్మ సంతృప్తిని ఇచ్చినట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరాలకు ఎంపీపీ నారాయణ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కోటిరెడ్డి, ఎంపీడీవో సురేంద్రనాథ్, ఎంఈఓలు త్యాగ రాజు, నాగ సుబ్బరాయుడు, ఏపిఎం గంగాధర్, ఏపీవో అంజనప్ప, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, కార్య దర్శులు, వీఆర్వోలు సచి వాలయ సిబ్బంది పూర్తిగా సహకరి ంచినట్లు చెప్పారు. అదేవిధంగా డాక్టర్లు ముని కుమార్, సిహెచ్ఓ సుమతి, సూపర్వైజర్ అమరావతి, పి హెచ్ ఎన్ సుమలత, ల్యాబ్ టెక్నీషియన్ పద్మ, ఫార్మసిస్ట్ వేమారెడ్డి, ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తమ విధులను తూచా తప్పకుండా పాటించి కార్యక్రమం విజయవంతం చేసినట్లు తెలిపారు.

మెడికల్ ఆఫీసర్ అనుపమ

సాహిత్య డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఘనంగా ప్రెస్సెస్ డే వేడుకలు

– నృత్యలతో అలరించిన విద్యార్థులు – విద్య వైద్యం జీవన గమనానికి పునాదులు– మాజీ మంత్రి డాక్టర్ డి ఎల్ రవీంద్ర రెడ్డి
– కళాశాల ప్రాంగనంలోకి నూతనంగా అడుగిడిన విద్యార్తులకు స్వాగతం పలికినుసాహిత్య డిగ్రీ , పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. సంజీవరెడ్డి, చైర్మన్ కె.సాయిరాం రెడ్డి

మైదుకూరు మేజర్‌న్యూస్ : మైదుకూరు నియోజక వర్గంలోని కాజీపేటలో సాహిత్య డిగ్రీ పీజీ కళాశాలలో ఎంతో ఘనంగా ప్రెస్సెస్ డే వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగామాజీ మంత్రివర్యులు డాక్టర్ డి ఎల్ రవీంద్ర రెడ్డి స్వాగత ఆహ్వానం పలికి బొకే ఇచ్చి దుస్యాలువాతో సాహిత్య డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. సంజీవరెడ్డి, చైర్మన్ కె.సాయిరాం రెడ్డి వారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. అతిధులను అధ్యాపక బృందంతోదృశలువ పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ నూతన విద్యార్థులను స్వాగతిస్తూ కార్యక్ర˘మాన్ని ఉద్దేశిస్తూ విద్యార్థిని విద్యార్థులతో మాజీ మంత్రివర్యులు డాక్టర్ డిఎల్ రవీందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తులో విద్యార్థుల పాత్ర ఎంతో ముఖ్యమని విద్యా వైద్యం తోనే ఈ దేశం అభివృద్ధి చెందుతుందని విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని సాహిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల విద్యార్థులకు స్వాగతిస్తూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ ఎన్. సంజీవరెడ్డి ,చైర్మన్ కె. సాయిరాం రెడ్డి మాట్లాడుతూసీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలకడం ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థుల మధ్య ఎటువంటి ర్యాగింగ్ లేకుండా అందరూ అన్నదమ్ములు అక్కచెల్లెళ్ల మాధురి కలిసిమెలిసి స్నేహబంధంగా ఒక కుటుంబంగా ఉండాలని విద్యార్థి చదువులతో పాటు సంస్కారవంతమైన బాధ్యత ఎంతో ముఖ్యమని అటు కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చే విధంగా భవిష్యత్తులో స్థిరపడాలని కళాశాల ప్రాంగనంలోకి నూతనంగా అడుగిడిన విద్యార్తులకు స్వాగతం పలుకుతూఇక నుండి మనం కలిసి మన విద్యా ప్రయానాన్ని కొన సాగించబోతున్నాం అనిజీవితం అనేది ఒక అంతులేని ప్రయానం ఈ ప్రయానంలో ఎన్నో మైలు రాళ్ళు దాటుతాం ఇది మనకు ఒక మరచి పోలేని మైలురాయిగా నిలవాలని కాంక్షిద్దాం. సత్ప్రవర్తనతో తోటి విద్యార్థుల పట్ల స్నేహ భావంతో మెలుగుదాం.మన కళాశాల నిబంధనలను పాటిస్తూ, క్రమశిక్షణతో, ఉన్నతమయిన విద్యాబుద్దులు నేర్చుకోని మనమందరం జీవితంలో ఉన్నత శిఖరాలధిరోహించాలని ఆశిస్తూ నా ఉపన్యాసాన్ని ముగిస్తున్నాను అని తెలపడం జరిగింది. భోజనాలు ముగించుకుని కల్చరల్ ఆక్టివిటీలో నృత్యాలతో సెల్ఫీ ఫోటోలతో అలరించిన విద్యార్థులు రెండు రోజుల నుంచి జరిగిన ఆటల పోటీలలో డాన్స్ మాస్టర్ లతో విద్యార్థులకు డాన్స్ నేర్పించి లెక్చలర్లో ఉపన్యా సాలతో సీనియర్ విద్యార్థులస్పీచ్‌లతోవిద్యార్థులుడాన్సులతో ఎంతగానోఅల్లరించడంసీనియర్‌జూనియర్ల మధ్య స్నేహ బంధాలతో సెల్ఫీలలో బంధించిన స్నేహితులు ఫోటోలుతీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాహిత్య కళాశాల అధ్యాపకేతర బృందం అనిల్ కుమార్‌రెడ్డి,విజయ్ కుమార్, సురేష్,భాస్కర్,నవీన్ కుమార్,హరిబాబు,రమేష్‌రెడ్డి,శ్రీధర్, వెంకటయ్య, రాజమోహన్, సుహాసిని, ప్రసన్న ,తహిర తాజిన్, భూమిరెడ్డిరవికళ్యాణ్,హర్షవర్ధన్, రాజేష్, అబ్దుల్లా, శివ, రాజేశ్వరి తదితరులు పాల్గొనడం జరిగింది.

రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : కృష్ణా జలాల పునః పంపిణి వ్యతిరేకిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో కడప నగరంలో ఈనెల 18వ తేదీ జరగనున్న రాష్ట్ర సదస్సును జయప్రదం కోసం ప్రజలందరూ సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ పోస్టల్ రిలీజ్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పోరుమామిళ్ల సీపీఐ మండల సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగినది. అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బచావత్ ట్రిబ్యునల్ 811టిఎంసీల కృష్ణానదీ జలాలను కేటాయించింది. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్ర ప్రదేశ్ కు 512 టిఎంసీలు, తెలంగాణాలు 299 టిఎంసీలను కేటాయించడం జరిగిందని. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా నీటి వివాదం సృష్టించి, రానున్న తెలంగాణా ఎన్నికలలో లబ్దిపొందేందుకు మోడీ సర్కార్ పావులు కదుపుతున్నది అన్నారు. అందుకను గుణంగా కృష్ణాజలాల పునఃపంపిణీపై కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసిందన్నారు. బ్రిజేష్కుమార్‌ట్రిబ్యునల్ అవార్డు ను ఇంత వరకు నోటిఫై చేయని పరిస్థితుల్లో ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల మధ్య జలాల పంపిణీ బాధ్యతను మళ్లీ అదే ట్రిబ్యునలకు కేంద్రం కట్ట బెట్టడం గమనార్హం అన్నారు. నాలుగు రాష్ట్రాలకు కలిపి కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాల్సి ఉండగా ఆంధ్ర, తెలంగాణాలకు మాత్రమే కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటును పరిమితం చేయడం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ కుట్రే అన్నా. ఇదే అమలయితే తెలంగాణాలో అనుమతుల్లే కుండా చేపట్టిన ప్రాజెక్టులన్నీ సక్రమమై పోతా యని ఆంధ్ర ప్రదేశ్ కు అన్యాయం జరుగుతుం దన్నారు. నాగార్జున సాగర్ ఆయకట్టుకు నీరందే పరిస్థితి ఉండదని, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతాలకు నీరందక తీరని నష్టం వాటిల్లుతుంద న్నారు. ఇది కేంద్రం లోని నరేంద్రమోడీ ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ కు చేస్తున్న మరో ద్రోహం. ఈ అంశంపై జగన్మోహ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాల న్నారు.ఈ నేపథ్యంలో "కృష్ణాజలాల పునః పంపిణీపై కేంద్ర ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్ ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు – సీమ ప్రాజెక్టులపై" ఈ నెల 18వ తేదీన కడపలోని వైఎస్ఆర్ ఆడిటో రియంలో "రాష్ట్ర సదస్సు" జరుగుతుంది. ఈ సదస్సుకు పార్టీలకతీతంగా రైతులు ప్రజలు తరలి వచ్చి సదస్సును జయప్రదం చేయాలన్నారుఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు బాలు, పిడుగు మస్తాన్, రవికుమార్, కేశవ, సుబ్బారెడ్డి, జాకోబ్ మండల నాయకులు ప్రసాద్, వెంకటేశ్వర్లు, బెల్లం బాషా, షేక్ మస్తాన్, సునీల్, నారాయణ, రేణుకమ్మ, , మహబూబ్ చాంద్ అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

నేడు కలెక్టరేట్లో "జగనన్నకు చెబుదాం - స్పందన" కార్యక్రమం

అధికారులతో సహా ప్రతి ఒక్కరూ కొవిడ్ ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలి –జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్

అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్ : ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు ఈ నెల 16న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి "జగనన్నకు చెబుదాం – స్పందన" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రంతో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. ముఖ్యంగా.. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే స్పందనకు రాగలరని తెలిపారు.అలాగేస్పందన కార్యక్రమం ప్రారంభానికి ముందు సోమవారం ఉదయం 9.45 గంటలకు అధికారులతో స్పందన పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహిస్తా మన్నారు. స్పందనకు సంబంధించి ఎస్ఎల్ఏ పరిధి దాటిన దరఖాస్తులు అన్నింటినివెంటనేపరిష్కరించి పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరుకావాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అలాగే స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై కూడా సమీక్షిస్తామన్నారు. అధికారులతో సహా స్పందనలో పాల్గొనే ప్రతి ఒక్కరూ కొవిడ్‌ప్రోటోకాల్‌తప్పనిసరిగా పాటిం చాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కన్యతీర్థంలో ఘనంగా శరన్నవరాత్రి మహెూత్సవాలు

జమ్మలమడుగు మేజర్ న్యూస్ : జమ్మలమడుగు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కన్యతీర్థం లోని శ్రీ బాల త్రిపుర సుందరి దేవి ఆలయంలో ఆదివారం దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రాత కాలమే ఆల యంలో గోపూజ, గణపతి పూజ, స్వస్తి వాచన, కలశ స్థాపన, గణపతి హెూమం, మహా మంగళారతి, తీర్థ ప్రసాద వినియోగం, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. తొలిరోజు అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక చర్య లు తీసుకున్నారు. శరన్నవరాత్రుల్లో అమ్మవారు వివిధ రూపాలలో దర్శనమిస్తారని భక్తులు దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించి బాల త్రిపుర సుందరి దేవి కృపకు పాత్రులగుదరని వారు కోరారు.

20 పాండిచ్చేరి మద్యం ఫుల్ బాటిళ్లు స్వాధీనం

CCTV
SURVEILLANCE 24x7

రాజుపాళెంమేజర్ న్యూస్: మండల పరిధిలోని వాసుదేవపురం గ్రామానికి చెందిన బండి ప్రభాకర్ రెడ్డి అనే వ్యక్తి వద్ద నుండి 20 పాండిచ్చేరి రాష్ట్రానికి చెందిన మద్యం ఫుల్ బాటిల్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆదివారం రాజుపాళెంఎస్ ఐ రాజగోపాల్ తెలిపారు ఈమద్యం విక్రయంపై కేసు నమోదు చేసి ముద్దాయిని కోర్టు హాజరపరచగా రిమాండ్ కు పంపడం జరిగిందన్నారు పాండిచ్చేరి రాష్ట్రానికి చెందిన ఫుల్ బాటిల్ల మద్యం సీసాలు ఇక్కడికి తీసుకువచ్చి అక్రమంగా ఈ మద్యం అమ్మకాలు సాగించేవాడని తెలిపారు

నల్ల రిబ్బన్లతో సంకెళ్లు వేసుకొని నిరసన

కలసపాడు మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన అంబేద్కర్ సర్కిల్ వద్ద ఆదివారం రాత్రి నవ్యాంధ్రప్రదేశ్ సృష్టికర్త మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్టు చేయడంపై బద్వేల్ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కే విజయమ్మ యువ నాయకుడు రితీష్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కలసపాడు లో బద్వేల్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ సాధన కారి రంతు ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద నల్లరిబ్బలతో సంకెళ్లు వేసుకొని కలసపాడు మండల నాయకులు నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు స్కిల్ డెవలప్మెంట్ చేసి నిరుద్యోగ యువతకు బాసటగా అనేకమంది తెలుగు విద్యార్థులకు అనేక కంపెనీలలో తమ ప్రతిభను చాటు చేసుకుని తమ భవిష్యత్తును బంగారు బాటలో ప్రయాణం చేయుటకు సహకరించిన నవ్యాంధ్రప్రదేశ్ సృష్టికర్త మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్ట్ చేశారని ఇప్పటికైనా పైశాచిక ఆనందం విడనాడి విడుదల చేయాలని కోరుతూ నల్ల రిబ్బన్లతో సంకెళ్లు వేసుకొని నిరసన తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి వెంకటరామిరెడ్డి మండల గౌరవ సలహాదారు డు చెముదూరు నాగేశ్వరరావు మండల టిడిపి యువ నాయకులు దుగ్గి రెడ్డి పెద్దిరెడ్డి రామకృష్ణారెడ్డి తెల్లపాడు మాజీ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి రోసి రెడ్డి భద్రయ్య రామాంజనేయులు రెడ్డి తంబళ్లపల్లె నారాయణరెడ్డి కలసపాడు షరీఫ్ షా మీరు శంఖవరం పట్టాభిరాంరెడ్డి కలసపాడు ఓబులేసు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు